# అగ్ని ప్రమాదంలో మూగ జీవాలు మృతి

**రెండు పశువుల పాకలు దగ్ధం**

**సుమారు ఐదు లక్షలు ఆస్తి నష్టం**



**పద్మనాభం.పెన్ పవర్, జులై 03** :మండలంలోని మద్ది గ్రామంలో నాలుగు పశువు లు రెండు పశువుల పాకలో అగ్ని ప్రమాదంలో దగ్ధమై సుమారు ఐదు లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు స్థానికులు అంచనా వేశారు. అదే గ్రామానికి చెందిన కనకల బంగారు నాయుడు కనకల పైడ్ నాయుడు పశువుల పాకలో మద్ది గ్రామంలో ఉన్న రామకోటి ఆశ్రమం వద్ద ఉన్నాయి వీరు ఇరువురు కు చెందిన 9 పశువులు ఆ పాకల్లో బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో రైతులు వర్షం పడుతుండడం వల్ల పాకలో పశువులను కట్టేసి 7 గంటల సమయంలో ఇంటికి వెళ్ళిపోయారు. అయితే జరిగిన అగ్నిప్రమాదం సంభవించడం ఆ సమయంలో రైతులందరూ పిల్లల వద్ద ఉండ టం వర్షం కూడా పడటం వల్ల మంటలు పాకలో నే బాగా విస్తరించి కాలిపోవడంతో పశువులు నాలుగు పశువులు మృతి చెందగా మరో నాలు గు పశు వులకు స్వల్ప గాయాలు రెండు పశు వుల ప్రమాద స్థితిలో ఉన్నాయని రైతుల ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. ఈ రైతులు పాడిపశువు లను పోషించి వారి జీవనం సాగిస్తున్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు





- విద్యార్థులు మరణాలు జరిగితే ఉపేక్షించను
- ప్రతీ విద్యార్థికి వైద్య పరీక్షలు
- విద్యార్థులకు హెల్త్ కేర్ కార్డులు నిర్వహణ
- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 3**: గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ హెచ్చరించారు.ఆశ్రమ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని విద్యార్థులు అనారోగ్యంగా ఉంటే వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం అందించాలన్నారు. ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వలన విద్యార్థులు మరణించకూడదన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యా శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, వైద్యారోగ్య శాఖ అధికారులతో విద్యార్థుల ఆరోగ్యంపై సమన్వయ సమావేశం నిర్వహించారు.జూమ్ కాన్ఫరెన్సులో ఆశ్రమ పాఠశాలల,గురుకులాల ప్రధానోపాధ్యాయులు, పిహెచ్సి వైద్యాధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ని ఆసుపత్రులు,మందులు అందుబాటులో ఉన్నప్పటికి విద్యార్థులు మరణిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యార్థులు మరణిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆశ్రమ పాఠశాలల్లో స్కూల్ హెల్త్ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.విద్యార్థుల హెల్త్ రికార్డుపై ఉపాధ్యాయులకు, వైద్యాధికారులకు అవగాహన ఉండటం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. ప్రతీ నెలా ఆశ్రమ పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రతీ నెలా నివేధికలు సమర్పించాలని సూచించారు.ఆశ్రమ పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహణకు సూక్ష్మ కార్యచరణ ప్రణాళికలు తయారు చేయాలని చెప్పారు. ఆశ్రమాల్లో ప్రతీ విద్యార్థికి వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు.మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు.ఆర్బి ఎస్కే పుస్తకంలో విద్యార్థి ఆరోగ్య వివరాలు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు.క్లాస్ టీచర్,వైద్యాధికారి, సూపర్వైజర్ అధికారులు ఆర్.బి.ఎస్.కె పుస్తకంలో సంతకం చేయకపోతే షోకాజ్ నోటీసు జారీ చేస్తామని హెచ్చరించారు.జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో మోనటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల సికిల్ సెల్ ఎనిమియా పరీక్షలపై వైద్యాధికారులను ప్రశ్నించారు. గోమంగి మినీ గురుకులంలో ఎంత మందికి సికిల్సెల్ ఎనిమియా స్క్రీనింగ్ చేసారని ఎటువంటి మందులు ఇస్తున్నారని ఆరా తీసారు. సికల్ సెల్ ఎనిమియా పిల్లలకు అదనపు పోషకాహారం అందించాలని ఆదేశించారు.సికిల్ సెల్ ఎనిమియా పరీక్షలు అన్ని పాఠశాలలో ఈనెలాఖరు నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేసారు.ఆశ్రమపాఠశాలల్లో సిక్ రూం ఏర్పాటు చేయాలని సూచించారు. సిక్ రూం రిజిష్టరు ఏర్పాటు చేసి సిక్ రూంలో ఉన్న విద్యార్థుల వివరాలు, అందించిన మందులు వివరాలు నమోదు చేయాలన్నారు.సికిల్ సెల్ ఎనిమియా పిల్లలకు అదనపు పోషకాహారం అందించాలని తలిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఆర్చరీ, రెజ్లింగ్, వాలీబాల్, అథ్లెటిక్స్, కబడ్డీ తదితర క్రీడలతో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.1100 మొబైల్ టవర్లు ఏర్పాటు చేసి కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్టం చేసామన్నారు.సిగ్నల్ అందుబాటులో ఉన్న చోట నుండి బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని చెప్పారు. పాఠశాలలకు హాజరు వేయడానికి అవసరమైన యంత్ర పరికరాలు సరఫరా చేయడం జరిగిందని వాటిని పాఠశాలల్లో ఏర్పాటు చేసి అటెండెన్సు వేయాలన్నారు. మూడు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు టీచర్ల అటెండున్సును పర్యవేక్షించాలని చెప్పారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు తక్కువగా ఉంటే ఎంఇఓలపై చర్యలు తీసుకుంటామన్నారు.4500 మంది విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించాల్సి ఉందన్నారు.ఈనెల 5 వ తేదీలో అందరిని పాఠశాలలో చేర్పించాలని ఆదేశించారు. పదిపాసైన విద్యార్థులను జూనియర్ కళాశాలల్లో చేర్పించాలన్నారు.తాగునీటి వనరులు క్లోరినేషన్ చేయాలని పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేసామని జిల్లా కలెక్టర్ చెప్పారు.కీటక జనిత వ్యాదుల నివారణకు ముందస్తు చర్యలు మలేరియా, డెంగ్యూ, చికెన్గున్యా జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమల మందు పిచికారీ పనులు సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. కీటకాలు వ్యాప్తి చేయకుండా వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని చెప్పారు.వారపు సంతల్లో వైద్య సేవలు అందించాలన్నారు.మలేరియా నివారణపై అవగాహన కల్పించాలన్నారు.ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచక పోతే సంబంధిత సిబ్బందిని వెంటనే విధులును తొలగించాలని ఆదేశించారు.జూలై 1 వ తేదీ నుండి ఆగస్టు 31 వరకు రెండవ విడత దోమల నివారణ మంది పిచికారీ పనులు చేపట్టడం జరగిందన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు కార్యచరణ అమలుకు అందరూ సమన్వయంతో పని చేసి స్ప్రేయింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ టి. విశ్వేశ్వరనాయుడు మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు నివారణకు నిర్దేశించిన కార్య చరణ ప్రణాళికలు పక్కాగా అమలు చేయాలన్నారు.క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి రోజు గ్రామాలలో పర్యటించి వైద్య సేవలు అందించాలని చెప్పారు. క్షేత్ర స్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రంపచోడవరం పి ఓ కె. సింహాచలం, జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీరవు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, డిసిహెచ్ఎస్ డాక్టర్ కె లక్ష్మి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి.ఎన్ ప్రతాప్,పిఓడిటిటి డాక్టర్ భారతి, సికిల్ సెల ఎనీమియా నోడల్ అధికారి డాక్టర్ బాజ్జి, జిల్లా మలేరియా అధికారి తులసి వైద్యాధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**స్వయం సహాయక బృందాలను వ్యాపార వేత్తలుగ తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం కలెక్టర్ విజయ క్రిష్ణన్**





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జులై 03 :** స్వయం సహాయక బృందాలను (ఎస్ హెచ్ జి) బలోపేతం చేయడం మరియు గ్రామీణ పేదలకు ఆర్థిక సేవలను మెరుగుపరచి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ స్పష్టం చేశారు. గురువారం ఉదయం కలక్టరేట్ సమావే శ మందిరంలో గ్రామీణా అభివృద్ధి సంస్థ సూక్ష్మ రుణాల ప్రణాళిక అమలు పై జిల్లా స్థాయి సహ కార బృందంతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిల్లో కమిటీ ఏర్పాటు చేసి అర్హులైన లబ్ది దారులను గుర్తించి పది రోజుల్లో గ్రౌడింగ్ పని పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ధ్రువీకరణ కోసం గ్రామ స్థాయి సమావేశాలలో పాల్గొనడా నికి లైన్ విభాగాలు తమ క్షేత్రస్థాయి కార్యకర్తలకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలన్నా రు. స్వయం సహాయక బృందాలకు డిజిటట లైజేషన్ లో బాగంగా సభ్యులకు బయోమెట్రిక్ ప్రమాణీకరణ ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ఎటువంటి అనినీతికి ఆస్కారం లేకుండా ప్రతియొక్క లబ్దిదారులకు సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆర్థిక చేరిక మరియు సూక్ష్మ సంస్థలకు మద్దతు ద్వారా స్థిరమైన జీవనోపాధిని ప్రోత్సహించడం ఈ ప్రణాళిక లక్ష్యం అన్నారు. ఎస్ హెచ్ జి సభ్యులకు నిర్వహించిన గ్రామ స్థాయి సమావేశాలకు గ్రామ సంస్థ సహాయకుడు , కమ్యూనిటీ కోఆర్డినేటర్ తో పాటు వ్యవసాయ సహాయకులు, పశువైద్య సహాయకులు, మత్స్యకార సహాయకులు మరియు రైతు సాధికార సంస్థ నుండి కార్యనిర్వాహకులు వంటి గ్రామ స్థాయి కార్యనిర్వాహకులు సమావేశానికి తప్పక హాజరు కావాలన్నారు. సంబంధిత రంగాలలోని లబ్ధిదారుల సంఖ్యను బట్టి, వేర్వేరు సమయాల్లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి వారు ఎంచుకున్న జీవనోపాధి ఎంపికల గురించి చర్చించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు శచీదేవి, వ్యవసాయం, ఉద్యానవనం, పట్టుపురుగుల పెంపకం, పశు సంవర్ధకం, మత్స్య సంపద, పరిశ్రమలు శాఖల అధికారులు , లీడ్ బ్యాంక్ మేనేజరు పాల్గొన్నారు.

# దేవాదాయ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు సమీక్షా

- ఆయా భూముల తాజా పరిస్థితులపై జులై 20 లోగా నివేదికలివ్వాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాలు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూలై 03** :జిల్లాలోని దేవాదాయ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో దేవాదాయ, రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న భూముల తాలూక తాజా పరిస్థితులను తెలు పుతూ జులై 20వ తేదీ లోగా నివేదికలు సమర్పించాలని, సంక్లిష్ట పరిస్థితులకు సంబం ధించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ క్రమంలో జిల్లా పరిధిలోని అంశాలను, ప్రత్యేకంగా జీవీఎంసీ పరిధిలోని సమస్యలను కలెక్టర్ అధ్యక్షతన సమావేశమైన కమిటీ ముందు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ నివేదించారు. టైటిల్ డీడ్ నమోదు, ప్రాపర్టీ రిజిస్ట్రేషన్, రీసర్వే నిర్వహించాల్సిన అంశాలను ప్రస్తావించారు. మ్యుటేషన్ల ప్రక్రియ లో జాప్యాన్ని నివారించేందుకు, రెవన్యూ అధికారుల నుంచి సంపూర్ణ సహకారం అవసరమని కోరారు. ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లకు సంబంధించి త్వరితగతిన దరఖాస్తులు సమర్పించాలని, దేవాదాయ శాఖ నుంచి ప్రతినిధిని నియమించుకొని రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జీవీఎంసీ పరిధిలోని కొన్ని ఆలయాల సమీపంలో జరిగిన రోడ్డు విస్తరణ వల్ల కోల్పోయిన భూములకు జీవీఎంసీ నుంచి టీడీఆర్లు తీసుకునేందుకు దరఖాస్తు చేయాలని చెప్పారు. పూర్ణామార్కెట్ కూడలి నుంచి సత్యనారాయణ స్వామి ఆల యానికి చేరుకునే మార్గంలో కేజీహెచ్ వైపు రెండు ప్రయివేటు దుకాణాలు వెలిశాయని, వాటివల్ల రాకపోకలకు ఇబ్బందులు కలగటమే కాకుండా ఇటీవల ప్రమాదం కూడా చోటు చేసు కుందని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చెప్పగా స్పందించిన కలెక్టర్ త్వరితగతిన పరి శీలించి చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అధికా రులను ఆదేశించారు. పూర్ణామార్కెట్ ప్రాంతంలోని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం సమీపం లో పాడుబడిన భవనం ఉందని, అది భక్తులపై పడే ప్రమాదముందని ప్రస్తావించగా సంబంధిత భవన యజమానికి నోటీసులు ఇవ్వాలని, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాల ని జీవీఎంసీ అధికారులకు సూచించారు. దేవా దాయ శాఖకు, ప్రయివేటు వ్యక్తులకు మధ్య భూములకు సంబంధించిన వివాదాలు ఉంటే రికార్డులను అనుసరించి చర్యలు తీసుకోవాలని సూచించారు. దక్షిణ నియోజకవర్గ ప్రాంతంలో దేవాదాయ శాఖకు ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు విషయం చర్చకు రాగా సంబంధిత నివేదికలను రాష్ట్ర స్థాయి అధికారులకు నివే దించాలని భూ పరిపాలన విభాగం సూపరింటెండెంట్ ను ఆదేశించారు. భీమిలి లక్ష్మీనరసిం హ స్వామి భూముల విషయంలో నెలకొన్న సందిగ్ధతపై విచారణ చేయాలని ఆలయ ధర్మకర్త విన్నవించగా రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, విశాఖ, భీమిలి ఆర్డీవోలు శ్రీలేఖ, సంగీత్ మాథుర్, దేవాదాయ శాఖ ఏసీ అన్నపూర్ణ, జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర, సర్వే శాఖ ఏడీ సూర్యారావు, పలువురు తహశీల్దార్లు, సర్వే, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత సహకారంతో షార్ట్ ఫిల్మ్, గోడ పత్రిక ఆవిష్కరణ





- మహిళలపై జరిగే దాడుల కేసుల్లోనిందితులను శిక్షించబడడంలో
- రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో విజయనగరం జిల్లా
- రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత

**క్రైమ్ బ్యూరో పెన్ పవర్ విజయనగరం జులై 03 :** మహిళలపై జరిగే దాడుల్లో నమోదైన కేసుల్లో నిందితులను శిక్షించడంలో రాష్ట్రంలోనే విజ యనగరం జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ మంత్రివర్యులు వంగలపూడి అనిత జూలై 3న అన్నారు. శక్తి మొబైల్ యాప్ లో ఉండే "ఎస్.ఓ.ఎస్." మరియు "సేఫ్ ట్రావెల్ ' ఆప్షన్స్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో యువత సహకారం తో రూపొందించిన షార్ట్ ఫిల్మ్ ను, గోడ పత్రికను రాష్ట్ర మంత్రి మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి వంగలపూడి అనిత ఆవిష్కరించారు.జిల్లా కలెక్ట రు వారి కార్యాలయంలో నిర్వహించిన "స్వర్ణాం ధ్ర ఏ2047" సమీక్షా సమవేశంలో పాల్గొనేందు కు విచ్చేసిన రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత మాట్లా డుతూ – మహిళలపై జరిగే దాడుల కారణంగా నమోదైన కేసుల్లో నిందితులు న్యాయస్థానాల్లో శిక్షింపబడే విధంగా చేయడంలో రాష్ట్రంలో విజ యనగరం జిల్లానే ప్రథమ స్థానంలో నిలిచింద న్నారు. జిల్లా ఎస్పీ మరియు ఇతర పోలీసు అధికారులు మహిళల భద్రతకుచేపడుతున్న చర్యలు ఫలితంగానే ఇది సాధ్యమైందని జిల్లా పోలీసుల పనితీరును ప్రశంసిస్తూ, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ను అభినందించారు. మహిళల భద్రతకు రాష్ట్రంలో కట్టుదిట్టమైన భద్రత చర్య లు చేపడుతున్నామన్నారు. రాష్ట్ర విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర పోలీసుశాఖ శక్తి యాప్ ను రూపొందించిందన్నారు.ఈ మొబైల్ యాప్ ను మహిళలు తమ మొబైల్ ఫోనులో నిక్షిప్తం చేసు కొని, ఆపద సమయంలో పోలీసుల సహాయా న్ని,రక్షణను పొందవచ్చునన్నారు. ఈ మొబైల్ యాప్లో "ఎస్.ఓ.ఎస్" మరియు "సేఫ్ ట్రావెల్" పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చొరవతో యువత, పోలీ సులు సంయుక్తంగా షార్ట్ ఫిల్మ్ ను రూపొందిం చడం అభినందనీయమన్నారు. శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ప్రెస్ చేయడం లేదా గాలిలో ఊపడం వలన ఆపదలో ఉన్నట్లుగా కాల్ సెంటరుకు సందేశాన్ని పంపుతుందన్నారు. వెంటనే, పోలీసులు స్పందించి దగ్గరలో ఉన్న పోలీసు స్టేషనుకు సమాచారాన్ని అందించి, వారిని రక్షించేందుకు, భద్రత కల్పించేందుకు చర్యలు చేవడతారన్నారు. అదేవిధంగా మహిళలు గుర్తు తెలియని వ్యక్తుల వాహనాల్లో ప్రయాణించే సమయంలో శక్తి యాప్లోని "సేఫ్ ట్రావెల్" బటన్ క్లిక్ చేయడం వలన వారి ప్రయా ణంపై నిఘా ఏర్పాటు చేసి, సురక్షితంగా వారిని గమ్య స్థానానికి చేర్చడానికి పోలీసు చర్యలు చేపడతారన్నారు. షార్ట్ ఫిల్మ్ రూపొందించుట లో భాగస్వాములైన యువతీ, యువకులను, పోలీసులను మంత్రి వంగలపూడి అనిత అభినందించారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – మహిళల రక్షణకు పోలీసుశాఖ కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు శక్తి మొబైల్ యాప్ పట్ల అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఐదు బృందాలు పని చేస్తున్నాయన్నారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా తమ మొబైల్ ఫోనులో శక్తి యాప్స్ డౌన్లోడు చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎం.ఈ.మంత్రి కొండ పల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు అతిథి గజపతిరాజు, లోకం నాగ మాధవి, ఎమ్మెల్సీలు ఇందుకూరి రఘురాజు, గాదె శ్రీనివాసులనాయుడు, ఎంపి కలిశెట్టి అప్పల నాయుడు, కలెక్టరు డా.బి.ఆర్. అంబేద్కర్, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, జాయిం ట్ కలెక్టరు సేతు మాధవ్, అదనపు ఎస్పీ పి.సౌ మ్యలత, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# "ఇంకెన్నాళ్లు? ఈ ఆదివాసీ విద్యార్థుల మరణాలు!"

- గిరిజన విద్యార్థి సంఘం నాయకుల ఆవేదన
- అల్లూరి జిల్లాలో ఆదివాసీ విద్యార్థుల మృతి కలచివేస్తున్న వాస్తవం
- హెల్త్ అసిస్టెంట్లు తక్షణమే నియమించాలన్న డిమాండ్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై3:** తల్లికి వందనం అంటూ పాఠశాలలు ప్రారంభమైన వారం దాటకముందే ఆదివాసీ విద్యార్థుల మరణాల వార్తలు వెలుగు చూస్తుండటం ఆందోళన కలిగిస్తోంది.గిరిజన విద్యార్థి సంఘం ( జి.ఎస్.యు) నాయకులు బూడిదే మాధవరావు (ప్రధాన కార్యదర్శి) ప్రభుత్వాన్ని హితవు పలుకుతూ, ప్రతి పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్లను తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు.గత ఐదేళ్లలో అల్లూరి జిల్లాలో గల పాఠశాలల పరిధిలో అనేకమంది గిరిజన విద్యార్థులు అనుమానాస్పదంగా మృతి చెందగా, కేవలం గత రెండు సంవత్సరాలలోనే సుమారు 32 మంది విద్యార్థుల మృతివార్తలు వెలుగుచూశాయి. ఈ క్రమంలో తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతూ, తమ పిల్లలను పాఠశాలలకు పంపేందుకు వెనుకంజ వేస్తున్నారు.ఇటీవల, జూలై 1వ తేదీన జి. మాడుగుల మండలంలోని సులభం పంచాయతీ, సెరుబయలు గ్రామానికి చెందిన పీవీటిజి తెగకు చెందిన 8వ తరగతి విద్యార్థిని మర్రి లక్ష్మీ బంధవీధి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో అకస్మాత్తుగా మరణించడం తీవ్ర కలకలం రేపింది.ఈ మృతి స్కూల్ యాజమాన్యం, అధికారుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని గిరిజన విద్యార్థి సంఘం ఆరోపించింది. "ఇలాంటివి ఇక పునరావృతం కాకూడదు. సిక్ లీడర్ల పేరుతో విద్యార్థులే మందులు ఇచ్చే పరిస్థితి వల్ల మరిన్ని ప్రాణాలు నష్టమయ్యే అవకాశం ఉంది. అందుకే హెల్త్ అసిస్టెంట్ల నియామకం అత్యవసరం," అని బూడిదే మాధవరావు అన్నారు.గతంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి హెల్త్ అసిస్టెంట్ల నియామకంపై హామీ ఇచ్చినప్పటికీ, అది వాస్తవంగా అమలుకాకపోవడం గమనార్హం. గత ప్రభుత్వ హయాంలో హెల్త్ అసిస్టెంట్లను తొలగించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇదే తప్పును పునరావృతం చేయకూడదని హెచ్చరించారు.విద్యార్థుల మౌలిక సదుపాయాలు, ఆరోగ్య పరిరక్షణపై ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ, జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పీఓ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులను జిల్లాలోని ప్రతి పాఠశాల సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.మర్రి లక్ష్మీ కుటుంబానికి న్యాయం జరగాలనీ, ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలనీ గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో జి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు కీరసాని కిషోర్, డివిజన్ అధ్యక్షులు మణుగూరు బాబుజి, మండల అధ్యక్షులు బోయిని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బావుల్లో క్లోరినేషన్ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎం పి డి ఓ ప్రేమ్ సాగర్.





**దుంబ్రిగుడ, పెన్ పవర్,జూలై 3:** మండల వ్యాప్తంగా ఉన్న బోరు బావుల్లో క్లోరినేషన్ చేయడం జరిగిందని మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్ అన్నారు. మండలంలోని సాగర పంచాయితీలో గురువారం సందర్శించి మంచినీటి అందించే ట్యాంక్ నీరును పరిశీలించి వాటర్ టెస్టింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పంచాయతీరాజ్ కమిషన్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని బోరుబావుల్లో వాటర్ టెస్టింగ్ నిర్వహించి దాని వేల్యూ వేషన్ తక్కువగా ఉంటే క్లోరినేషన్ చేస్తున్నమన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న బోరు బావులు, చేతి పంపు బోర్లు తోపాటు అన్ని బావులను పరిశీలించి వాటర్ టెస్టింగ్ నిర్వహించి క్లోరినేషన్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి, ఇంజనీర్ అసిస్టెంట్లు, ఆయా పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల బకాయిలు చెల్లించండి.

- మన్య సీమ కళాజాత అధ్యక్షులు అప్పలరాజు.



**దుంబ్రిగుడ, పెన్ పవర్,జూలై 3:**గత 2018 సంవత్సరంలో జన్మభూమి, గ్రామదర్శిని కార్యక్రమాలకు కళాజాత ద్వారా ప్రదర్శించిన బకాయి సొమ్మును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే చెల్లించాలని మన్య సీమ కళాజాత బృందం అధ్యక్షులు ఎం. అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ తరపున అనేక మారుమూల గ్రామాల పంచాయతీల్లో జన్మభూమి, గ్రామదర్శిని వంటి కార్యక్రమాలు కళారూపంలో గిరిజనులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.దానికి సంబంధించిన బకాయి సొమ్ము ఇప్పటివరకు చెల్లించకపోవడంతో కళాకారులు అంత తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని చెప్పారు. కలని నమ్ముకుని జీవనం సాగిస్తున్న కళాకారులకు ఇప్పటివరకు బకాయి సొమ్ములు చెల్లించకపోవడం తీవ్ర విచారకరం అన్నారు. 2018 సంవత్సరంలో అనేకమంది కళాకారులు అప్పులు చేసి అనేక గ్రామాల్లో కార్యక్రమాలు ప్రదర్శించడం జరిగిందన్నారు. బకాయి సొమ్ము కోసం కొంతమంది కళాకారులు పోరాడి అలసిపోయి జీవనం సాగించలేక అప్పులు పాలై మృతి చెందారని కూడా చెప్పారు. కళాకారుల బాధాకరమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కళాకారుల బకాయి సొమ్మును అందించాలని ఆయన కోరారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఘన స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం,జూలై 03.** :హైదరాబాదు నుండి ఇండిగో విమానంలో విశాఖ విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

విశాఖ విమానాశ్రయంలోగణ స్వాగతం పలికిన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు

విశాఖ విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన నగరంలోకి ర్యాలీగా బయలుదేరిన మాధవ్...

మాధవ్ కామెంట్స్.తన తల్లిదండ్రులు ఆశీస్సు లతో తనకు ఒక ఉన్నతమైన పదవి చాపట్టడం చాలా గర్వంగా ఉందని మా పార్టీ ఉన్నతమైన సిద్ధాంతంతో కూడిన పార్టీ అని నేను విశాఖ వాసిగా గతంలో ఎమ్మెల్సీగా విశాఖలో పనిచే యడం జరిగిందని కూటంతో కలిసి సమస్యలు రాయలసీమ నుండి ఇటు శ్రీకాకుళం వరకు అభివృద్ధి చేస్తానని తెలిపారు

# అవినీతికి పాల్పడిన కానిస్టేబుల్ను సస్పెండ్

నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి



**క్రైమ్ బ్యూరో,పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 03** :విధులలో అవినీతికి పాల్పడిన ఒక కానిస్టేబుల్ ను సస్పెండ్ చేసిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి,పి.ఎమ్ పాలెం నందు బీచ్ మొబైల్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జి. బాబూ రావు ఒక వైన్ షాప్ నందు పని చేస్తున్న వ్యక్తి నెంబరు సేకరించి, మరుసటి రోజు అతని నెంబరుకు వేరే వ్యక్తి ఫోన్ పే ద్వారా కొంత నగదు పంపి, కొంత సమయం తరువాత సదరు నగదును తన సొంత నంబరుకు పంపిం చుకున్న విషయం ప్రత్యేక నిఘా ద్వారా సిపి గారి దృష్టికి రావడం జరిగినది. ప్రాథమిక విచార ణలో సదరు విషయం నిర్ధారణ జరిగినది.

పోలీసు కమీషనర్ పై సంఘటన పై తీవ్రంగా స్పందించి, సదరు జి. బాబూ రావు ను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేశారు.నగర పోలీసు శాఖ లో పని చేయు అధికారులు మరియు సిబ్బంది పూర్తి పారదర్శకముగా తమ విధులు నిర్వర్తించాలని, విధులలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, అవినీతికి పాల్ప డినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటా యనీ తెలిపారు.

నగర పోలీసు శాఖలో ఎవరైనా లంచం అడి గినా , తీసుకున్నా వెంటనే సి.పి ఇచ్చిన 7995 095799 నంబరుకు తెలియజే యమని, వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగు తుందనీ సి.పి తెలియజేశారు.

# కొట్నాపల్లి క్వారీ పై చర్యలు తీసుకోరా...?



- క్వారీ పై అధికారులకు అంత ప్రేమ ఎందుకో.
- బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు



**హుకుంపేట పెన్ పవర్ జూన్ 03 గురువారం :** హుకుంపేట మండల కేంద్రానికి అనుకుని వున్నా కొట్నాపల్లి క్వారీ పై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవటం లో ఎందుకు విఫలం అవుతున్నారని బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు ప్రశ్నించారు, గత కొన్ని నెలలు గా కొట్నా పల్లి క్వారీ వల్ల ఇబ్బందులు ఎదురుకుంటున్నా ప్రజలు ఆందోళన లు చేస్తూ, స్పందన లో సైతం పిర్యాదు చేస్తున్నారని అయినా అధికారుల్లో కనీసం చలనం లేకపోవటం ఆశ్చర్యకరం అన్నారు, అనుమతులకు మించి రిగ్గింగ్ బ్లాస్ట్ చెయ్యటంతో సమీపంలోనీ గిరిజన ప్రజల అవాసాలు దెబ్బతినటమే కాకా అనారోగ్యల బారిన పడుతున్నామని, క్వారీ డస్ట్ వలన పంటలు కూడ సక్రమంగా పండే పరిస్థితి లేదని స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చారాని అయన తెలిపారు, స్పందన లో పిర్యాదు చేసిన కూడ ఫలితం లేకపోవటం తో గిరిజన ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు, మోతాదుకి మించి మందుగుండు రిగ్గింగి బ్లాస్టింగ్ చెయ్యటం మూలాన గర్భిణీ స్త్రీలు, ఈ లోకం చూడని పశు గుడ్డు కూడ వాయు కాలుష్యం, నీటి కాలుష్యం వల్ల అనారోగ్యం బారిన పడి గ్రహణం మొర్రి, ఊపిరి తిత్తుల సమస్య వంటి వ్యాధులతో జన్మించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు,త్వరలో బాధిత గిరిజన గ్రామాలను మా రాష్ట్ర, జిల్లా నాయకులతో సందర్శించి అధికారుల అలసత్వం పై జాతీయ ఎస్టి కమిషన్, మానవ హక్కుల కమిషన్ కు పిర్యాదు చేస్తామని స్పష్టం చేసారు, ఇకనైనా ప్రజల కోసమే పని చెయ్యటానికి వచ్చిన అధికారులు ప్రజల పక్షాన నిలిచి కొట్నా పల్లి క్వారీ పై తగు చర్యలు తీసుకుని గిరిజన ప్రజలకు క్వారీ సమస్య నుంచి విముక్తి చెయ్యాలని డిమాండ్ చేసారు.

# ఎమ్ వి వి ఎస్ మూర్తి సేవలు మరువలేనివి

టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, జులై 03** :తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎం వి వి ఎస్ మూర్తి జయంతి సందర్భంగా జిల్లా తెలు గుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రప టానికి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి పూలమాల లు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సంద ర్భంగా బాబ్జి మాట్లాడుతూ ఎంవివిఎస్ మూర్తి సేవలు మరువలేనివి అని అన్నారు. లోక్ సభ సభ్యులు గా టిడిపి నేతగా నియోజకవర్గం అభి వృద్ధికి కృషి చేసి తద్వారా పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, శాసనసభ మాజీ సభ్యులు కొండ పల్లి అప్పలనాయుడు , భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు ,రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత, పైలా ముత్యాల నాయుడు , వానపల్లి గాయత్రి ఫణి కుమారి , గణగళ్ళ సత్య , బుడుమూరి గోవిం ద్ ,పప్పు రాజారావు , ఒమ్మి అప్పలరాజు, నా గోతి శివాజీ, విజయనగరం మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కర్రోతు వెంకట నరసింగరావు తదితరు లు పాల్గొన్నారు

# నర్సీపట్నంలో ఘనంగా ప్రపంచ మెకానిక్స్ డే



**నర్సీపట్నం, పెన్ పవర్ (జులై 03) :**ప్రపంచ మెకానిక్స్ డే ను నర్సీపట్నంలో శ్రీ విజయ దుర్గ మెకానిక్ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన మెకానిక్ లు అందరూ అట్టహాసంగా జరుపుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు మాకిరెడ్డి అప్పారావు ఆధ్వర్యంలో మెకానిక్లు ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పాలు, పండ్లు, రొట్టె అందజేశారు. అనంతరం మెకానిక్లు అందరూ బైకులపై సిబిఎం కాంపౌండ్ నుండి పెదబొడ్డేపల్లి వరకు ర్యాలీగా వచ్చారు. శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులను ఉద్దేశించి అప్పారావు మాట్లాడుతూ ప్రపంచ మెకానిక్స్ డే సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సభ్యులందరూ ఒకే మాటపై నిలబడుతూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ప్రశంసించారు. సంఘంలో ఏ సభ్యుడికి కష్టం వచ్చినా ఆదుకుంటున్నామని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి మెకానిక్ లకు ప్రత్యేకంగా సంక్షేమ పథకాలు అందేలా రాష్ట్రస్థాయిలో యూనియన్ నాయకులు కృషి చేస్తున్నారన్నారు. సభ్యులందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బండారు చిరంజీవి, కార్యదర్శి ఆర్. బాబ్జి, సహాయ కార్యదర్శి కైసర్ల మూర్తి, కోశాధికారి రుత్తల గోవిందు, కచ్చర్ల గణేష్, కోయిలాడ శ్రీను, కేసనకుర్తి ఆచారి, మాకిరెడ్డి సత్తిబాబు, లోవ, రవి తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉంటా ... అధైర్య పడవద్దు..

- బాధిత కుటుంబాల కు పరామర్శ లో మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి..





**కురుపాం, పెన్ పవర్, జులై -03,** అండగా ఉంటా ... అధైర్య పడవద్దని మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి బాధిత కుటుంబాలకు బరోసనిచ్చారు. గురువారం కురుపాం మండలంలోని గొటివాడ, పి లేవిడి, మొండెంఖల్లు, వెంపటాపురం, నీలకంఠాపురం, బొడ్డమానగూడ గ్రామాలలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. అలాగే అన్ని విధాలా ఆదుకుంటామని బాధిత కుటుంబాల సభ్యులకు బరోసానిచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమం లో కురుపాం ఎంపీపీ శెట్టి పద్మావతి, జెడ్పీటీసీ గొర్లి సుజాత, వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

# టి.డి.ఆర్. లు జారీ ప్రక్రియకు పత్రాలను సమర్పించాలని

# రోడ్డు కొలతలను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్ .





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 03 :** జగదాంబ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు విస్తరించిన రోడ్డు కొలతలను పరిశీలించి, రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి టిడిఆర్ లు జారీ చేసే విషయంలో సంబంధిత కొలతల లో ఎటువంటి తేడాలు లేకుండా చూడాలని చీఫ్ సిటీ ప్లానర్ ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం ఆయన జీవీ ఎంసీ జోన్ -4 పరిధిలో గల జగదాంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు విస్తరింపజేసిన రోడ్డు కొలతలను స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా జగదంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్డు విస్తరించిన రోడ్డు మ్యాప్ ను పరిశీలించి, ఈ విస్తరణలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో ముందుగా సూపర్ బజార్ వద్ద ఉన్న విశాలాంధ్ర బుక్ హౌస్ ప్రతినిధులతో వారి ఆస్తికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని, విశాలాంధ్ర బుక్ హౌస్ లోపల కొలతలను నిర్వహించి టిడిఆర్ జారీకి సంబంధించిన పత్రాలను పరిశీలించారు. జగదాంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్డు విస్తరించక ముందు, విస్తరణ తర్వాత ఎన్ని ఆస్తులు విస్తరణలో కోల్పోయాయో అని ఆరా తీస్తూ, టిడిఆర్ లు ప్రస్తుతం జారీకి సంబంధించి ఏ స్థాయిలో ఉన్నాయని పట్టణ ప్రణాళిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూర్ణ మార్కెట్ పాత ప్రభాత్ థియేటర్ వద్ద, రవీంద్ర గోల్డ్ కవరింగ్ దుకాణం, ఏవీఎన్ కాలేజీ డౌన్ సమీపంలోని శ్రీ సాయి అనంతలక్ష్మి ఎంటర్ప్రైజెస్ వ్యాపారుల కు సంబంధించిన ఆస్తుల కొలతలను,రోడ్డు విస్తరణ కొలతలను స్వయంగా పరిశీలించి వారి ఆస్తులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం టిడిఆర్ లు విడుదల కు సంబంధించి ఫైల్స్ యొక్క కొలతలను క్షుణ్ణం గా పరిశీలించి, ఎటువంటి అవకతవకల కు అవకాశం లేకుండా టిడిఆర్ లు జారీ ప్రక్రియకు పత్రాలను సమర్పించాలని చీఫ్ సిటీ ప్లానర్ ను ఆదేశించారు.జీవీఎంసీ పరిధిలో టౌన్ సర్వే కు సంబంధించిన పూర్తి సమాచారంతో కూడిన రికార్డులను ఒక దస్తా కాపీనీ సమర్పించాలని ఎస్టేట్ ఆఫీసర్ పి. సన్యాసినాయుడును కమిషనర్ ఆదేశించారు.అనంతరం రవీంద్ర గోల్డ్ కవరింగ్ దుకాణం ముందు ఉన్న వ్యర్థాలను గత నాలుగు రోజుల నుండి తొలగించనందున పారిశుద్ధ నిర్వహణలో ఆలసత్వం వహించిన వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అతనికి షోకాజు నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.పూర్ణ మార్కెట్ వద్ద వైజాగ్ ట్రెండ్స్, ప్రగతి ఫుట్వేర్ వ్యాపారస్తులు ఫుట్పాత్లను ఆక్రమించి వ్యాపా రాలు నిర్వహిస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఫుట్పాత్తులు పాదచారుల సౌకర్యార్థం నిర్మించామని, ఫుట్పాత్లను ఆక్రమించి వ్యాపా రాలు జరిపినట్లైతే తగిన చర్యలు చేపడతామ ని వారికి సూచిస్తూ, నగరంలో ఫుట్పాతులను ఆక్రమించి వ్యాపారాలను నిర్వహిస్తున్న వాటిని వెంటనే తొలగించే ప్రక్రియ చేపట్టాలని పట్టణ ప్రణాళిక అధికారులకు కమిషనర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, డిసిపి హరిదాస్, ఏసిపి ఝాన్సీ లక్ష్మి, టౌన్ సర్వేయర్ బాలకృష్ణ, టిపిఓ, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవల అవగాహన.





**గుమ్మలక్ష్మీపురం జులై 03. పెన్ పవర్.** గిరిజనల్లో బ్యాంకింగ్ సేవల పట్ల అవగాహన పెంచాలనే ఉద్దేశ్యంతో గుమ్మలక్ష్మీపురం మండలం బాలేసు గ్రామంలో సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఫైనాన్సియల్ లీటరసీ.కురుపాం కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా డిజిఎం జగదీష్ ముఖ్య అతిధిగా విచ్చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ముఖ్యంగా గిరిజన ప్రాంతలలో ఉన్న ప్రజలకి బ్యాంకింగ్ సేవలు చేరువ అవ్వాలనే సదుద్దేశంతో ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని ప్రతీ ఒక్కరు బ్యాంకింగ్ సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా వారు అక్కడ ప్రజలకు గొడుగులు అందజేశారు. ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని,గ్రామానికి అవసరమయ్యేవి తెలుసుకుని మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్స్వచ్ఛంద సంస్థ పీడీ మరియు పీఎం ఆంజనేయులు,అశోక్, మరియు సిఎఫ్ఎల్ ప్రాజెక్ట్ జిల్లా సమన్వయ అధికారి ఫణికుమార్,కౌన్సిలర్స్ వినోద్, కిషోర్,బాలేసు గ్రామ విఓఏ రాజారావు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## చిన రుషికొండలో.సుపరిపాలన





- తొలి అడుగు లో భాగంగా
- విద్యుత్ సమస్యకు నెలరోజుల్లో పరిష్కారం
- పెద్దిపాలెం ప్రజలకు గంటా హామీ

**,భిమిలి, పెన్ పవర్, జులై 03 :**పెద్దిపాలెం ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్య నెల రోజుల్లో పరిష్కారమవుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. సుపరిపాలన - తొలి అడుగు కార్యక్ర మంలో భాగంగా గురువారం పెద్దిపాలెంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. విద్యుత్ ఫీడర్ పై వ్యవసాయ కనెక్షన్లు ఎక్కువ ఉన్నందున తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపో తుందని స్థానికులు ఫిర్యాదు చేశారు. గతంలో ఎమ్మెల్యే సూచన మేరకు సమస్య పరిష్కారా నికి ఇప్పటికే చర్యలు చేపట్టామని విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ సమస్యను అధిగమించడానికి మొత్తం 700 విద్యుత్ స్తంభాలు వేయాల్సి ఉండగా, 350 వరకూ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన స్థంభాలు వేయడం నెల రోజుల్లో పూర్తవుతుందన్నారు. అలాగే మచ్చవానిపాలెం - పెద్దిపాలెం రోడ్డు కావాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, లేదా అనేది ఎమ్మెల్యే ఆరా తీశారు. అర్హతలున్నప్పటికీ సంక్షేమ పథకాలు అందడం లేదని చెప్పగా.. కొత్త పెన్షన్లు తదితర పథకాలకు ప్రభుత్వం ప్రకటించినప్పుడు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, సాయి గణేష్, సురేష్, చందక అప్పలరాజు, మీసాల సత్యనారాయణ, గాడు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.చిన రుషికొండలో.

సుపరిపాలన - తొలి అడుగు లో భాగంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువా రం జీవీఎంసీ 8 వ వార్డు చిన రుషికొండలో పర్యటించారు. దెబ్బతిన్న రోడ్లు, కాలువలు పునర్నిర్మించాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. అలాగే మంచినీరు సన్న ధార వస్తుం డడం వల్ల ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, కొత్త పైపులైన్ వేయాలని జీవీఎంసీ అధికారు లను ఆదేశించా రు. ప్రభుత్వ పథకాల విషయంలో చేసిన ఫిర్యాదులు పరిశీలించి చర్యలు తీసుకుంటాన ని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లొడగల అప్పా రావు, చెట్టిపల్లి సన్యాసిరావు, సారిపల్లి శ్రీను, దొరబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న దేశవ్యాప్త సమ్మె: లేబర్ కోడ్స్ రద్దు కోసం సీఐటీయూ పిలుపు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 3:**ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9న దేశవ్యాప్త కార్మిక, కర్షక, ఉద్యోగ సంఘాల సమ్మె నిర్వహించనున్నట్టు సీఐటీయూ ప్రకటించింది.ఈ మేరకు అల్లూరి జిల్లా సీఐటీయూ అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్, జీకే వీధి మండల కార్యదర్శి గడుతురు సత్యనారాయణ పిలుపునిచ్చారు.జీకే వీధి మండల కేంద్రంలో సీఐటీయూ నాయకులు ఆటోల్లో స్టిక్కర్లు అతికించి సమ్మెకు ప్రచారం నిర్వహించారు. కార్మికులు, ఆటో డ్రైవర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన లేబర్ కోడ్స్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే రూపొందించబడ్డాయని, ఇవి కార్మికుల హక్కులకు విరుద్ధమని నాయకులు విమర్శించారు. ఈ కోడ్స్ వల్ల పని గంటలు, సెలవులు, ఆరోగ్య భద్రత వంటి పలు కార్మిక హక్కులు తుంగలో తొక్కే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి.కనీస వేతనం రూ.26,000గా నిర్ణయించాలి.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలి.కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాలను రద్దు చేయాలి.స్కీమ్ కార్మికులను క్రమబద్ధీకరించి కార్మికులుగా గుర్తించాలి.సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి.పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. ఈపిఎస్ కనీస పెన్షన్ రూ.9,000కు పెంచాలి.బిల్డింగ్ %డ% బీడి కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి. కార్మిక సంక్షేమ నిధిని తిరిగి జమ చేయాలి.ముఠా,ఆటో కార్మికుల సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు ఈ దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో ప్రతి కార్మికుడు, ఉద్యోగి చొరవతో పాల్గొని తమ హక్కులను కాపాడుకోవాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు.



## 13 వ వార్డు లో "సుపరిపాలనలో తొలి అడుగు"



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 3** సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం 13వ వార్డు లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ. చంద్రబాబునాయుడు సూచనలతో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం పాలన ఏడాది గడిచిన సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు కోసం వివరించి, వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకొని, ఇచ్చిన మాట ప్రకారం రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ,అభివృద్ధి పథకాలు అమలు పరుస్తామని తెలిపారు.13వ వార్డ్ 13 బూత్ పాండురంగాపురం 17 ఎర్ని దుర్గా నగర్ పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు ప్రభుత్వం ప్రోత్సహం.

- పంపిణీ చేస్తున్న బొత్తాడ గౌరీ శంకర్.



**గుమ్మలక్ష్మీపురం జులై 03.పెన్ పవర్.** మండల కేంద్రంలో పాడి రైతులను ప్రోత్సహిస్తు ప్రభుత్వం రాయతీ పై పశు దాణా అందిస్తున్న గుమ్మలక్ష్మీపురం సర్పంచ్ బొత్తాడ గౌరీశంకర్ సచివాలయం పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రం వద్ద పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం పశు దాణా బస్తాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దాణా తో పశువులు ఆరోగ్యంగా ఉండి పాల ఉత్పత్తి పెరుగుతుందని గౌరీ శంకర్ అన్నారు,గుమ్మలక్ష్మీపురం,గొరడ.పశు వైద్యధికారి పి.లక్ష్మణ రావు మాట్లాడుతూ మండలనికి 50 శాతం రాయతీ పై 4000 కేజీలు దాణా సిద్ధంగా ఉంది అని,రైతులు దాణాను వీనియోగించుకోవాలని లక్ష్మణరావు అన్నారు.ఈ కార్యక్రమం లో పశు సంవర్ధక శాఖ,సచివాలయం సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

## పరశురాముని అవతారంలో శ్రీ జగన్నాథుడు.



**కురుపాం/ జియ్యమ్మవలస, పెన్ పవర్, జులై -03.** పార్వతీపురం మన్యం జిల్లా జిఎం వలస మండలం చిన మేరంగి గ్రామంలో. శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవంలో భాగంగా గురువారం ఏడవ రోజుగుండిచ మండపంలో శ్రీ జగన్నాథ స్వామి పరశురాముని అవతారంలో దర్శనమిచ్చారు శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవం ఏడు రోజులు పూర్తయిందని జులై 5వ తేదీన మారు రథయాత్ర జరుగుతుందని ఆలయ ప్రధాన పూజారి గిరిధర పాత్రో తెలిపారు రైతులు పంటలు బాగా పండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని తొమ్మిది రోజులు పాటు గుండు చ మండపం కు వెళ్లి శ్రీ జగన్నాథ స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది ప్రతిరోజు గుండిచా మండపానికి వెళ్లి వందలాది మంది భక్తులు శ్రీ జగన్నాథ స్వామిని దర్శించుకుంటున్నారు.

## ఘనంగా దాడి వీరభద్రరావు జన్మదిన వేడుకలు





**అనకాపల్లి, పెనపవర్, జులై 03:**మాజీ మంత్రివర్యులు శ్రీ దాడి వీరభద్రరావు జన్మదిన సందర్భంగా కసింకోట గ్రామం, బాలికోన్నత పాఠశాలలో తెదేపా నాయకులు వేగి పవన్ కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతిలో పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ప్రథమ స్థానం సాధించిన వారికి రూ. 5000, ద్వితీయ స్థానం సాధించిన ఇద్దరికీ వారికి రూ.3000 చొప్పున నగదు పురస్కారాలు అందజేయడం జరిగింది. అనంతరం కేకును కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి బాబు, పెదపాటి కళ్యాణి,బొడ్డేడ బాలాజీ,వేగి వెంకట్రావు, దాడి కృష్ణ, పెంటకోట నాయుడు, దాడి రాము, బోబ్బరి రాము, చెవ్వేటి నాగరాజు, స్కూల్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, హెచ్ఎం గారు తదితరులు పాల్గొన్నారు.

## 200 బైక్ల ర్యాలీ తో పి.వి.ఎన్ మాధవ్ కి ఘన స్వాగతం

- పారిశ్రామిక ప్రాంత బిజెపి నాయకులు



**ములగాడ ,పెన్ పవర్, జులై 03 :**బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా ఏర్పాటు నుంచి విశాఖ జిల్లా పార్టీ ఆఫీస్ వరకు రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి ఘన స్వాగతం పలకడం జరిగింది, ముందు గా విశాఖ వెస్ట్ పారిశ్రామిక ప్రాంత బిజెపి నా యకులు హారతులు ఇచ్చి గజమాలవేసి స్వాగ తం కలవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిమేర శ్రీనివాస రావు ,రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు కొక్కి లిగడ్డ విజయబాబు మండల అధ్యక్షులు లక్క రాజు రామకృష్ణ తెప్పల సతీష్, అనిల్, కవులూ రి గురుమూర్తి, పొలిమేర హరిత, కొత్తలంక భువనేశ్వరి , మల్ల రవి పరిమి కృష్ణ, సతీష్, అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు జరిగింది, 200 బైక్లతో ర్యాలీగా వెళ్లి స్వాగతం చెప్పడం జరిగింది

## రాత్రి పూట తిరిగితే కేసులు నమోదు చేస్తాం

- ముంచంగిపుట్టు ఎస్ఐ జే రామకృష్ణ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 03.**మండల కేంద్రంలో రాత్రి 11 గంటలు దాటిన తరువాత రోడ్ల మీద అనవసరంగా ఎవరైనా తిరుగుతూ గస్తీ పోలీసులకు కనబడితే పోలీసు కేసులు తప్పవని ఎస్సై జె రామకృష్ణ అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. మండల కేంద్రంలో రాత్రి11 గంటలు దాటిన తరువాత అనవసరంగా ఎవరు రోడ్లపై సంచరించరాదని, ప్రస్తుతం మండలంలో జరుగుతున్న దొంగతనాలు ఇతరేతర సంఘటనలు జరుగుతున్న దృష్ట్యా రాత్రి వేళలో పోలీస్ గస్తీతో పాటు పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల ప్రజలంతా గమనించి రాత్రి 11 గంటల తరువాత అత్యవసరం అయితే తప్ప రోడ్లమీదికి ఎవరు సంచరించరాదన్నారు. అనవసరంగా సంచరిస్తూ పోలీసులకు పట్టుబడితే వాళ్లను గంజాయి పైలెట్లుగా లేదా దొంగలుగా అనుమానించాల్సి ఉంటుందని, ఈ విషయాన్ని మండల ప్రజలందరూ గమనించాలని ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఇటీవల మూడు షాపుల్లో దొంగలు చొరబడి హల్ చల్ చేశారని, పనిలేకుండా రాత్రి సమయంలో అనవసరంగా తిరుగుతుంటే దొంగలుగా పరిగణిస్తామని ఆయన హెచ్చరించారు.

# పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రైస్తవ దినోత్సవం.

**అరకులోయ పెన్ పవర్ 3 :**యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్స్ ఆధ్వర్యంలో భారతీయ క్రైస్తవ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అరకులోయ మండల కేంద్రంలో భారతీయ క్రైస్తవ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. రెవ.బి.ఇ.సంజీవ్ కుమార్ అధ్యక్షతన అరకులోయ"జీసస్ ప్రేయర్ హౌస్ లో ఎంతో సంతోషకరముగా వేడుకలు నిర్వహించారు. ప్రెసిడెంట్ రెవ.ప్రసాద్ పాల్ బిషప్ విజయ్ డేనియల్ మూడీ, రెవ.బి.జాన్,.వాలసి.బాబురావు, ఎంపీటీసీ ఆనంద్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేశారు. క్రీ.శ. 52 జూలై 3 న భారతదేశమునకు యేసుక్రీస్తు సువార్తను తీసుకువచ్చిన యేసుక్రీస్తు శిష్యుడు తోమాను జ్ఞాపకం చేసుకొనుట ఆశీర్వాదకరమని రెవ.బి.ఇ.సంజీవ్ కుమార్ జనరల్ సెక్రటరీ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. భారతీయ క్రైస్తవ దినోత్సవ వేడుకలలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాస్టర్.ఏలీయా రాజు, ఎలీషా, శ్యామల రావు, కన్వీనర్ బాబురావు, ట్రజరర్ శామ్యూల్ పాస్టర్, క్రైస్తవ సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# 20 లీటర్ల నాటు సారా స్వాధీనం..



**ఒకరు అరెస్ట్....**

**కురుపాం/ జియ్యమ్మ వలస, పెన్ పవర్, జులై -3**

జియమ్మవలస మండలం గడసంగిపురం లో కురుపాం ప్రోహిబిషన్ %ండ% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ పి. శ్రీనివాసరావు వారి సిబ్బంది తో కలిసి అక్రమంగా నాటు సారా అమ్మకం గూర్చి వచ్చిన సమాచారం లో భాగంగా దాడులు చేసి నాటు సారాయా అమ్మకం చేస్తున్న గడసంగి పురం కు చెందిన గరుగు బిల్లీ దమయంతి ని గురువారం అదుపులోకి తీసుకొని ఆమె వద్దనుండి 20 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకొని , ఆమెకి క నాటు సారా సరఫరా చేసిన చినమేరంగి చెందిన వ్యక్తి పై కూడా కేసు నమోదు చేశామని త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు.దమయంతి ను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తము కోర్టు లో హాజరు పరిచా మన్నారు.

ఈ సందర్భంగా సీఐ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామలలో తరచుగా నాటుసారా తయారీ, రవాణా,అమ్మకాలు చేస్తు పట్టుబడుతున్న వారిపై మరియు నాటు సారాయా వ్యాపారానికి పరోక్షంగా సహకరిస్తున్న వారిని స్పెషల్ స్క్వాడ్ ల సహాయంతో ట్రాక్ చేస్తున్నామని అటువంటి వారు మరలా పట్టుబడితే అటువంటి వారిపై పీడి చట్టం ప్రయోగిస్తామని హెచ్చరించారు. . ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ జె. రాజశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్ చంద్రబాబు



- సింగయ్య మృతిపై శవ రాజకీయాలు
- చంద్రబాబు శవరాజకీయాలు చేయడం మానుకోవాలి
- వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్రావు ఆగ్రహం
- విశాఖలోని పార్టీ సిటీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన జూపూడి ప్రభాకర్రావు
- సింగయ్య మరణంపైన చంద్రబాబు విషం కక్కుతున్నాడు
- చనిపోయిన వ్యక్తి గురించి నోటికొచ్చినట్టు మాట్లాడటం తగదు
- సింగయ్య భార్య అనుమానాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి
- వైయస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్రావు డిమాండ్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జులై 03 :**స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబు శవరాజకీయాలతో దిగజారిపోతు న్నారని వైయస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్రావు మండిపడ్డారు. విశాఖప ట్నం వైయస్ఆర్సీపీ నగర పార్టీ కార్యాలయం లో మీడియాతో మాట్లాడుతూ సత్తెనపల్లిలో చనిపోయిన దళితుడు సింగయ్యను కించపరిచే లా చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దళితుల పట్ల చంద్రబాబుకు ఉన్న చులకనభావంకు ఈ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయని అన్నారు. కనీసం చనిపోయిన వారి పట్ల ఒక మనిషిగా చూపించాల్సిన గౌరవాన్ని కూడా చూపించలేని సంస్కారం చంద్రబాబు సొంతమని మండిప డ్డారు. ఇంకా ఆయనేమన్నారంటే.డైవర్షన్ పాలిటిక్స్లో భాగంగా చంద్రబాబు సింగయ్య మృతిపై శవ రాజకీయాలు చేస్తున్నారు. ప్రతిపక్ష నేత వైయస్ జగన్ సత్తెనపల్లి పర్యటనలో సింగయ్య అనే వైయస్సార్సీపీ కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే దానిపై చంద్రబాబు కుట్రలకు తెర తీశారు. చనిపోయిన వ్యక్తిపట్ల కానీ, ఆ దళిత కుటుంబంపై గానీ కనీస సానుభూతి, గౌరవం లేకుండా చంద్రబాబు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడు. సింగయ్య మరణంపై ఆయన భార్య లూర్దు మేరీ అనుమానాలు వ్యక్తం చేస్తే ప్రభుత్వం సమాధానాలు చెప్పుకోలేని పరిస్థితుల్లోకి వెళ్లిపోయింది. ప్రమాదం జరిగిన తర్వాత కూడా బాగానే మాట్లాడిన వ్యక్తి ఎలా మరణించాడని ప్రశ్నిస్తోంది. మంత్రి నారా లోకేష్ తన ఇంటికి మనుషులను పంపించి బెదిరింపులకు పాల్పడుతున్నారని మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేసింది. ప్రమాదం విషయంలోనూ గుంటూరు ఎస్పీ రెండుసార్లు పరస్పర భిన్నమైన ప్రకటనలు చేశారు. వాటన్నింటికీ సమాధానం చెప్పుకోలేని చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్కి తెరదీశారు. వైయస్ జగన్ ని నెల్లూరు పర్యటనకు వెళ్లనీయకుండా అనుమతుల పేరుతో ఇబ్బందులు సృష్టించారు. ప్రతినెలా ఇచ్చే పింఛన్కు అంత పబ్లిసిటీనా? నాడు వైయస్ జగన్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తే, చంద్రబాబు ప్రతినెలా రూ. 4 వేల పింఛన్ ఇవ్వడం కోసం పబ్లిసిటీ పేరుతో రూ. కోట్లు ప్రజాధనం వృధా చేస్తున్నాడు. సూపర్ సిక్స్ హామీలన్నీ గాలికొదిలేయడంతో నెలకోసారి ఇచ్చే పింఛన్ పంపిణీకి మూడు పార్టీలు పోటీ పడుతున్నాయి. ప్రభుత్వ వసతి గృహాల్లో బొద్దింకలతో భోజనం పెడుతున్నారు. సాక్షాత్తు హోంమంత్రి తినే అన్నంలోనే బొద్దింకలు కనిపిం చినా ఈ ప్రభుత్వంలో కదలిక రావడం లేదు. గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా వారిని ఆదుకునే ప్రయత్నం చేయడం లేదు. విద్య వైద్య రంగాలను నిర్వీ ర్యం చేశారు. కూటమి ఏడాది పాలనలోనే అన్ని వ్యవస్థలూ భ్రష్టుపట్టిపోయాయి. వైయస్ జగన్ పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తే ఓర్చుకోలేక వాటిని కూడా నిలేపేసిన దుర్మార్గ ప్రభుత్వానికి మహిళలనే బుద్ధిచెప్పే రోజులు త్వరలోనే రాబోతున్నాయి.

ఈ కార్యక్రమంలో పార్టీ కార్యాలయం లో పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర ఎస్.సి విభాగం ఉపాధ్యక్షులు రెయ్యి వెంకట రమణ , పార్టీ ముఖ్యనాయుకులు అల్లంపల్లి రాజ బాబు , పిలా వెంకట లక్ష్మి , ద్రోణంరాజు శ్రీ వాత్సవ్ , కార్పొరేటర్లు శశికల అనుబంధం విభాగం అధ్యక్షులు బోని శివ రామ కృష్ణ , సనపల రవింద్ర భరత్ , పులగం కొండ రెడ్డి , లక్ష్మణ , జిల్లా అధికార ప్రతినిధి మల్లేశ్వరి, పార్టీ నాయుకులు శేఖర్ , సాగర్, సూర్య , మహేష్ తదితరులు పాల్గొన్నారు

## యస్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం.....




**కురుపాం, పెన్ పవర్, జులై -3:**యస్ సొసైటీ సహకారంతో తయారు చేసిన క్లాత్ బ్యాగ్ (గుడ్డ సంచులు) కురుపాం తహసీల్దార్ జయ గారి చేతుల మీదుగా బియ్యల వలస పంచాయితీ సర్పంచ్ పువ్వుల.ఆజ్జరి కి, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది మరియు కార్యాల యానికి వచ్చిన ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దర్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి చెప్పి గుడ్డ మరియు జ్యూట్ తో తయారు చేసిన బ్యాగ్ లు వాడటం ద్వారా పర్యావరణం పరిరక్షించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు . యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగం పై సరైన అవగాహన లేక ప్లాస్టిక్ వినియోగం చాలా ఎక్కువ గా ఉంది కావున బియ్యాలా వలస, గోటివాడ మరియు ఆర్.కే. బాయి పంచాయితీల్లో ముందుగా ప్లాస్టిక్ వ్యతిరేకంగా అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ క్లాత్ బ్యాగ్ వినియోగించేలా ప్రోత్సహిస్తున్నాము అని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహీల్దార్ కార్యాలయ సిబ్బంది మరియు బియ్యాలా వలస పంచాయితీ మాజీ సర్పంచ్ పువ్వుల పత్తి పాల్గొన్నారు.

# రాయితీపై విత్తనాలు పంపిణీ కార్యక్రమం.

ప్రభుత్వ విప్ %ఁ% ఎమ్మెల్యే.తోయక్క జగదీశ్వరి.





**గుమ్మలక్ష్మీపురం జులై 03. పెన్ పవర్.** మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో 100% రాయితీతో కందులు మరియు రాగులు విత్తనాలను ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చినటువంటి రాయితీల అన్ని రకాల విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె రైతులకు సూచించారు.ఇదివరకు కురుపాం ఏడిఏ రెడ్డి అన్నపూర్ణ,గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి, జియ్యమ్మవలస మండలాల ఏవో లు పల్లేరుక శంకరరావు,జ్యోత్స్న, భారతి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్,కొమరాడ మండల రైతు అధ్యక్షులు బత్తిలి శ్రీను,మూడు మండలాల ఏవోలు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు,తదితరులు ఉన్నారు.

## వై ఎస్ ఆర్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి.

:జిల్లా అధ్యక్షుడు పరీక్షితరాజు పిలుపు.



**కురుపాం / జియ్యమ్మ వలస , పెన్ పవర్, జులై -3**:ఈనెల 5న వై ఎస్ ఆర్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్వతీపురం మన్యం జిల్లా వై ఎస్ ఆర్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షితరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి ప్రతిపక్ష నేత,మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పార్టీ రీజినల్ కోఆర్డినేర్,మాజీ మంత్రి కురసాల కన్నబాబు, మాజీ మంత్రులు, పార్లమెంట్ పరిశీలకులు, ఎంపీ, ఎమ్మెల్సీ,నియోజకవర్గ సమన్వయకర్తలు మాజీ ఎమ్మెల్యే లు ముఖ్యనాయకులు హాజరవుతారని కావున శనివారం పార్వతీపురం సౌందర్య థియేటర్ దగ్గరలో గల రాయల్ కన్వెన్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నందున పార్టీ శ్రేణులు,మండల పార్టీ అధ్యక్షులు,జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు,జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు,రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం నుండి మండల స్థాయి పార్టీ కమిటీల వరకు వివిధ హోదాలో గల సభ్యులు , ఎంపిపి లు, జడ్పీటీసీ లు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు, మాజీ డిసిసిబి,మాజీ డిసిఎంఎస్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు,కార్పొరేటర్ లు,కౌన్సిలర్ లు, సర్పంచ్ లు , ఎంపిటిసి లు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పలు వార్డులలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాలు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 3:**కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాలు తూర్పు నియోజకవర్గం 11,12, వార్డులలో చేపట్టారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు చేపడుతున్న కార్యక్రమాలలో వార్డుల వారీగా అధినాయకత్వం కదిలింది. 11,12 వార్డులలో వార్డు సమన్వయకర్తలు అధ్యక్ష కార్యదర్శులు ముగడ రాజారావు. అచ్యుత రావు. ఒమ్మి సన్యాసిరావు.గాడి సత్యం. ఒమ్మి అప్పలరాజు. కూటమి ప్రభుత్వం సంవత్సరకాలం పరిపాలన పుట్టిన సందర్భంగా ప్రభుత్వ పథకాలను ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు వివరిస్తూ ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలు వారికి అందించి, మై టిడిపి యాప్ లో సంక్షేమ పథకాలు వారి కుటుంబాలు ఎన్ని వచ్చినవి ఏమి రాలేదు అని అడిగి ప్రతిదీ నమోదు చేసుకుంటూ ప్రభుత్వం పనితీరు బాగుందా బాగాలేదా పర్వాలేదా అని అడిగి వారి ప్రజల నుండి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. అదేవిధంగా ఎన్నికల హామీ సూపర్ సిక్స్ హామీలు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ఆగస్టు 15 నుండి ప్రారంభం కానున్నదని అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేర్చుతామని ప్రజలకు వివరించారు. వార్డుల వారిగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా అభిప్రాయాలను తెలుసుకోవడం ప్రభుత్వ పథకాలు వివరించడం చేపట్టారు. కార్యక్రమంలో ఎడువాక సన్యాసిరావు. పోలారావు. మూదిఅప్పారావు కృష్ణంరాజు.నాయుడు. పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధి ప్రాజెక్టులుపై దృష్టి

- ప్రజలకు స్వచ్ఛ మైన తాగునీరు అందించేందుకు చర్యలు
- జీవీఎంసీ ఇంజనీరింగ్ ప్రాజెక్టులపై సమీక్ష జీవీఎంసీ కమిషనర్.



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 03. :**విశాఖ నగర అభివృద్ధి ప్రాజెక్టులుపై దృష్టి సారించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిం చారు. గురువారం ఆయన బీచ్ సమీపంలో ఉన్న స్మార్ట్ సిటీ కార్యాలయంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో విశాఖ నగరాభివృద్ధి దిశగా పలు ఇంజనీరింగ్ ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధి దిశగా జీవీఎంసీ అన్ని జోన్లలో ఇప్పటికే ప్రతిపాదించిన రోడ్ల యాన్యుటి మోడల్ ప్రతిపాదనలపై , అభివృద్ధిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. . రోడ్లు, కాలువలు, కల్వర్టులు ,కూడళ్ళ అభివృద్ధి, రోడ్డు సెంటర్ మీడియనులు , విద్యుత్ దీపాలు, నీటి సరఫరా నిర్వహణ, డిసాలినేషన్ ప్లాంటు తదితర ఇంజనీరింగ్ పనుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంజనీరింగ్ అధికారులకు కమి షనర్ ఆదేశించారు. నగరంలో పలు పార్కులను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, తాగునీటి ప్రాజెక్టుల అభి వృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు స్వచ్ఛ మైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని, నగరంలో నిర్మాణంలో ఉన్న భూగ ర్భ డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయా లని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రుషికొండ వద్ద డ్రైనేజీ స్కీమ్ పనులు పై కార్య చరణ చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిస్తూ విశాఖ నగరాన్ని సుందరంగా, ఆకర్ష ణీయంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందు కు జీవీఎంసీ ఇంజనీరింగ్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని ప్రధాన ఇంజనీర్ పల్లమరాజుకు కమిషనర్ ఆదేశిం చారు.

ఈ సమీక్ష సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, అందరు పర్యవేక్షక ఇంజనీర్లు, స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్,ఏపీ యు ఐ ఎం ఎల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# భాగ్యవతి సేవా సంఘం ఆధ్వర్యంలో రెయిన్ కోట్ లు అందజేత

- రెయిన్ కోట్ ల వితరణ పై పారిశుధ్య కార్మికులు హర్షం.
- సేవా సంఘం సభ్యులు బి పూర్ణరావు, కే మోహన్



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 03.**మండల కేంద్రంలో భారీ వర్షానికి సైతం నిత్యం తడుస్తూ పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు భాగ్యవతి సేవా సంఘం సభ్యులు బోర్గం పూర్ణరావు, కె మోహన్ చేతులు మీదుగా రెయిన్ కోట్ లు వితరణ చేశారు. ఈ సందర్భంగా గురువారం భాగ్యవతి సేవా సంఘం సభ్యులు పూర్ణరావు మాట్లాడుతూ.. భాగ్యవతి సేవా సంఘం అధ్యక్షురాలు జర్రెల పంచాయతీ సర్పంచ్ బోర్గం భాగ్యవతి ఆదేశాలతో మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికులు వర్ష కాలంలో ప్రతిరోజు వర్షంలో తడిచి చెత్తా చెదరాలు తీస్తుండటాని, వారు పడుతున్న బాధలు చూసి కనికరించిన సర్పంచ్ భాగ్యవతి ఆదేశాలతో సేవా సంఘం సొంత నిధులతో రెయిన్ కోట్ ల పంపిణి చేశామన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు గొబ్రు, నింది మాట్లాడుతూ.. గడచిన వారం రోజుల నుండి ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షంలో తడుస్తూ పని చేస్తున్నామని, దీనిని గమనించిన భాగ్యవతి సేవా సంఘం సభ్యులు తమకు రెయిన్ కోట్ లు అందించారని హర్షం వ్యక్తం చేశారు. భాగ్యవతి సేవా సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యవతి సేవా సంఘం సభ్యురాలు బి పూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాదమునకు విరాళం



**సింహాచలం, పెన్ పవర్, జూలై 3 :** శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో శ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాదమునకు పైడిమాంబ కాలనీ వేపగుంట విశాఖపట్నంనకు వీర వెంకట శ్వేత, కార్తీక్ అమర్నాథ్, శ్రీ ధృతి, రామ మోహన్, సరస్వతి కుటుంబ సభ్యులు శ్రీ స్వామివారి నిత్య అన్న ప్రసాదంనకు రూ. లక్ష రూపాయలు నగదు పి.ఆర్.ఓ ఆఫీస్ నందుగల డొనేషన్ కౌంటర్ నందు నగదు చెల్లించి రశీదు పొందారు. వీరికి ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి సి వి వి.పద్మనాభరాజు (విక్రమ్) దాతకు అన్న ప్రసాద బాండును అందజేశారు . తదుపరి దాతకు దర్శనము అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి శేష వస్త్రంతో సత్కరించి ఆలయ పర్యవేక్షణ అధికారి ప్రసాదాలను అందించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు దాతలను అభినందించారు

# బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై ఉక్కు పాదం

సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి,

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 03 :**ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్ ద్వార అమాయ కులను తప్పు త్రోవ వైపుకు మల్లిస్తు బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహించకుండా భగ్నం చేసే కార్యక్రమం లో బాగంగా విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ వారు విశాఖపట్నం లో ప్రధాన మంత్రి గారి పర్యటన యొక్క పనిలో బిజీ షెడ్యూల్లో ఉన్న కూడా బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపుతున్నారు. మాయ మాటలు చెప్పి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, డబ్బుల ఆశ చూపించి, వాళ్ళ దగ్గర ఉన్న డబ్బు అంత ఖాళీ చేసే బెట్టింగ్ వెబ్ సైట్ లలో డబ్బు పెట్టేలాగా అలవాటు చేస్తూ జీవితాలను నాశనం చేస్తున్న వారిని అదుపు చేసి ప్రక్రియ లో భాగం గా సైబర్ క్రైమ్ పోలీస్ వారు క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారికీ మ్యుల్ బ్యాంకు అకౌంట్స్ సప్లై చేస్తున్న కసింకోటకు చెందిన ఒక వ్యక్తిని పత్యేక మైన నిఘా విభాగమును పెట్టి, సాంకే తిక పరిజ్ఞానంతో చాకచక్యంగా వ్యవహరించి ఇదివరకే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.ముద్దాయి దగ్గర నుంచి రాబట్టిన సమాచారం మేరకు ఆ ముద్దాయి మ్యుల్ బ్యాంక్ ఖాతాలను డబ్బులు అవసరం ఉన్న కొంతమంది అమాయకులను వలవేసి వారి వద్ద ఖాతాలు సేకరించి ఆ బ్యాంకు ఖాతాలును బెంగళూరు వెళ్లే ట్రావెల్ బస్సుల ద్వారా లేదా కొరియర్ ద్వారా గాని వాటిని ప్రధాన ముద్దాయి కి పంపిస్తూ వుంటాడు, ఆ ప్రధాన ముద్దాయి తన దగ్గర పనిచేసే వాళ్ల ద్వారా ఆ ఎకౌంట్లో అన్ని కలెక్ట్ చేసుకుని వాటిని బెట్టింగ్ కోసం ఉపయోగిస్తూ ఉంటాడు.దానిపై దర్యాప్తు ప్రారంభించిన విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసు వారు వివిధ కోణాల్లో దర్యాప్తు చేసి ఆదునిక సాంకేతిక సహాయంతో ఈ యొక్క బెట్టింగ్ కార్యకలాపాలు బెంగళూరులో నిర్వహి స్తునారు అని తెలుసుకొని విశాఖపట్నం పోలీస్ కమిషనర్ ఆదేశాలు మేరకు బిలేకహళ్లి, బెంగళూరులో ఉన్నఒక డెన్ ను గుర్తించి దానిపై దాడి చేసి అక్కడున్న 13 మంది ముద్దాయిలను అదుపులో తీసుకోవడం జరిగింది మరియు అరెస్టు చేసి విశాఖపట్నం తరలించి రిమాండ్ కు పంపించడం జరిగింది. వీరిలో మధ్యప్రదేశ్ -01, చత్తిష్ ఘర్ %-% 08, ఝూర?ండ్-02 , బీహార్ -02 రాష్ట్రాలుకి చెందిన వారు. దరియప్తులో బాగం గా బెట్టింగ్ కార్యకలాపాలు కోసం ఊపయోగిస్తు న్న 57 ఫోన్స్,, 137 బ్యాంక్ పాస్ బుక్స్ 11 లాప్టాప్ , 132 ఏటీఎం కార్డ్స్, 04 సీసీ కెమెరా స్, 2 రౌటర్, 1 క్యాష్ కౌంటింగ్ మిషన్సీజ్ చేయడం జరిగింది. వీళ్ళు వివిధ రాష్ట్రాలకు చెందినవారు వీళ్ళందరూ ఆన్లైన్ ద్వారా పరిచ యం ఏర్పాటు చేసుకొని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ఒక దగ్గర కూడుకొని ఆన్లైన్ ద్వారా వివిధ రాష్ట్రాల్లో ఉన్న వాళ్లతో పరిచయం పరిచయం పెంచుకొని వాళ్ళ ద్వారా మ్యుల్ బ్యాంక్ అకౌంట్లను కొరియర్ ద్వారా సేకరించి వాటిని ఆన్లైన్ బెట్టింగ్ కార్యకలాపాలకు ఉపయోగిస్తూ అమాయకులైన వారిని బెట్టింగ్ ఊభిలోకి లాగి అప్పులపాలు చేయిస్తూ వారి వధ నుంచి డబ్బులు దండుకోవడం జరుగుతుంది.

ఈ యొక్క ముద్దాయిలు కొన్ని టీమ్స్ గా ఉండి ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. ఒక టీమ్ రెడ్డి అన్న462, ఇంకో టీం బెట్ బాయ్ బుక్%ఎ%52 అనే బెట్టింగ్ వెబ్సైట్స్ నడుపుతున్నారు. ప్రతి టీం లో షిఫ్ట్ కు ఇద్దరు చొప్పున 24 గం పని చేస్తారు. ఈ బెట్టింగ్ నడపడానికి ప్రధాన ముద్దాయి అందరికీ వన్ వీక్ ఆన్లైన్ ట్రైనింగ్ ఇస్తాడు. ఈ బెట్టింగ్ నడపడానికి బ్యాంక్ అకౌంట్స్ మరియు సిమ్ కార్డ్స్ అని ప్రధాన ముద్దాయి కొరియర్ ద్వారా పంపుతాడు. ఆ యొక్క బ్యాంక్ అకౌంట్స్ వారి వద్ద గల మొబైల్స్ లో లాగిన్ అయ్యి ఈ అకౌంట్స్ వెబ్సైట్స్ కు యాడ్ చేసి. పంటర్స్ పై బెట్టింగ్ వెబ్సైట్స్ క్లిక్ చేసినపుడు వారి యొక్క వాట్సాప్ కు ఈ యొక్క బెట్టింగ్ వెబ్సైట్స్ లో అన్ని బెట్టింగ్ గేమ్స్ వివరాలు, బ్యాంకు అకౌంట్ నెంబర్, యూపీఐ డి లు ఆటోమేటిక్ గా పంపబడతాయి. పంటర్స్ ఆ అకౌంట్లో బెట్టింగ్ అమౌంట్ వేస్తారు. వీలూ వారికి యూజర్ నేమ్ పాస్వర్డ్ క్రియేట్ చేసి వారి యొక్క యూజర్ ఐడి కి వారు డిపాజిట్ చేసినటువంటి అమౌంట్ను యాడ్ చేస్తారు. ఆ అమౌంట్ తో పంటర్స్ క్యాసినో, క్రికెట్ బెట్టింగ్ మొదలగు అనేక రకాల బెట్టింగ్ గేమ్స్ ఆడుతారు. పంటర్స్ గెలిచినట్లైతే బెట్టింగ్ అమౌంట్ విత్డ్రా కు రిక్వెస్ట్ పెడతారు వాటికీ డిపోజిట్ చేస్తారు, లేకపోతే విత్ డ్రా ఉండదు. అలాగే రోజు వారి వచ్చిన ప్రాఫిట్ ను ప్రతిరోజూ ఉదయం వాట్సప్ గ్రూప్ లో ప్రధాన ముదాయి అకౌంట్ వివరాలు పెట్టి ఆ అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయమంటాడు.

# తొంబై ఒకటవ వార్డులో పర్యటించిన గణబాబు తనయుడు మౌర్య సింహా





**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 3 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు జీవీఎంసీ 91వ వార్డ్ లక్మినగర్, గోపాలపట్నం నందు ప్రభుత్వం విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు తనయుడు టీడీపీ యువనేత మౌర్య సింహ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో

భాగంగా ఇంటింటికి తిరిగి గడిచిన గత సంవత్సరం లో చేసిన అభివృద్ధి , అందించిన సంక్షేమ ఫలాల గురించి వివరించారు. మౌర్య సింహ ప్రాంత ప్రజలు యొక్క సమస్యలను తెలుసుకొని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చరు.

ఈ కార్యక్రమంలో 90 వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడీ రమణ మరియు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అధ్యక్షులు కార్యదర్శి మహిళా నాయకులు, బూత్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు పలువురు పాల్గున్నారు.



# వైసీపీ నాయకుడు దొడ్డి కిరణ్ ఇంటికి విచ్చేసిన మాజీ మంత్రి





**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 3 :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జీ, మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఈరోజు కొత్తపాలెం రాష్ట్ర యూత్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దొడ్డి కిరణ్ ఆహ్వానం మేరకు తన ఇంటికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో 89వ వార్డు అధ్యక్షులు దొడ్డి లక్ష్మి, పెందుర్తి నాయకులు గండి రవి, 88వ వార్డు ప్రెసిడెంట్ దాడి నూకరాజు, కాంద్రేగుల త్రినాథ్, తులసి, విజయ్, కొండపు సత్తిబాబు ఎర్ర గంగరాజు, కాళ్ళ మురళి, పి.తులసి, మణి, వాసు, రాకేష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనగర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన భవిత సెంటర్ కోఆర్డినేటర్





**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 3 :** జీవీఎంసీ 91వ వార్డు లక్ష్మీనగర్, ఈ బ్లాక్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న భవిత సెంటర్ను ఇన్క్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ డి అప్పల నాయుడు సందర్శించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఇస్తున్న ఐఈఆర్టి కోఆర్డినేటర్లు ధనలక్ష్మి, మాధవి లను కొనియాడారు. పిల్లలచేత వారి పేర్లను రాయించారు. అలాగే ఆదివారం నుండి శనివారం వరకు ఇంగ్లీషులో రాయించారు.

పిల్లలు చిన్న చిన్న అభినయ గేయాలను కూడా పాడారు. లక్ష్మీనగర్ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్ ప్రభాకరరావు ఉపాధ్యాయుడు ఎం మోహనరావు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో ప్రతిపక్ష విమర్శలకు బహిరంగ సమాధానం



● "రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం"

**గాజువాక, పెన్ పవర్, జులై 3:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా టిడిపి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ పరిశీలకుడు ఎం.వి.వి. చౌదరి, గాజువాక టిడిపి నేత పల్లా రమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్‌లు, పోలింగ్ బూత్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లకు టిడిపి యాప్ వినియోగం, సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అనంతరం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రూపొందించిన ప్రత్యేక కరపత్రాన్ని విడుదల చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్వశుద్ధి అనంతలక్ష్మి, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రతన్, 75వ వార్డు అధ్యక్షుడు నమ్మి అప్పారావు, 73వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ బలగ బాలు నాయుడు, 71వ వార్డు అధ్యక్షుడు సింగుర్ అనంత, 68వ వార్డు అధ్యక్షుడు గండికోట తాతారావు, 76వ వార్డు అధ్యక్షుడు బొసెట్టి అప్పారావు, 74వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ దువ్వి శ్రీనివాసు అప్పలరాజు, పోలవరపు జ్యోతి, వేపగంధం శ్రీప్రియ, పంచదార ఉగ్రం, వియ్యపు వెంకన్న, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## , ప్రజాభీష్టం మేరకు కూటమి ప్రభుత్వం పరిపాలన





**గాజువాక :పెన్ పవర్, జూలై 03:** జీవీఎంసీ 66 వార్డులో కైలాష్ 195,196, బూతులో సుపరిపాలన తొలి అడుగు, కార్యక్రమం జరిగింది, ప్రజల నుంచి మంచి స్పందన, అభిప్రాయాలు, వచ్చిన సంక్షేమాల కోసం, వాళ్ల నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది, ఇలాగే కూటమి ప్రభుత్వం, పేద ప్రజల పక్షాన ఎప్పుడూ ఉండాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, గాజువాక శాసనసభ్యుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కి, వార్డు నాయకులకి కూటమి నాయకులకు అభినందనలు తెలియపరుస్తున్నారు

ఈ కార్యక్రమం నెలరోజులు కూడా ఇదే ఉత్సాహంతో జరుపుతామని వార్డు నాయకత్వం కూడా ముందుకు వస్తుంది ఇంత మంచి కార్యక్రమం,, లో పాల్గొన్న, మహమ్మద్ రఫీ, గోమాడ వాసు, రతన్ కాంత్,పెంటకోట పవన్,హాఫిజ్, లక్ష్మణరావు, రమణ, తారకేష్, బుజ్జి, ఆన్సర్ వల్లి, సాదు రావు, మహమ్మద్ ఇంతియాజ్ భాష, ఆర్ టి నాయుడు సాయిరాం, ముఖ్యంగా మహిళా నాయకులు, స్వర్ణ పూడి రంబయి, జయలత, సరోజినీ, ఆశ, లలిత, ముఖ్యంగా వినాయక హౌస్ ఓనర్ ఎల్ ఫెరిసియేషన్ సభ్యులు కూడా ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొన్నారు .

# పాముకాటుతో గెమ్మెలి వాసు మృతి

● గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి





**చింతపల్లి పెన్ పవర్ జూలై 3 :-**చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయితీ పాలమామిడి గ్రామానికి చెందిన గెమ్మెలి వాసు పాముకాటుతో మృతి చెందడంతో కుటుంబం దిక్కుతోచని పరిస్థితుల్లో ఉందని, ప్రభుత్వం ఆ కుటుంబాన్నీ ఆదుకోవాలని గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి కోరారు. పాల మామిడి గ్రామంలో నివాసముంటున్న వాసు రాత్రి పడుకునే ముందు సెల్ ఫోన్ చార్జింగ్ పెట్టి నిద్రపోయాడన్నారు. ఆ సమయంలో కరెంటు పోవడంతో మొబైల్ తీసుకుని బాత్రూంకి వెళ్లే క్రమంలో చార్జింగ్ పెట్టిన మొబైల్ ను తీస్తూ ఉండగా సెల్ఫోన్ పక్కనే ఉన్న పాము కాటు వేసిందన్నారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన ద్విచక్ర వాహనంపై తాజంగి ఆసుపత్రికి తీసుకు వెళ్లారని, అక్కడ వైద్యం అందించినప్పటికీ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు అన్నారు. మృతిచెందిన గెమ్మెలి వాసు కు భార్య వలసి, ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారిని కాబట్టి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని ఆయన కోరారు. పాల మామిడి గ్రామానికి సరైనటువంటి రోడ్డు సౌకర్యం లేక అంబులెన్స్ రాలేకపోయిందని లేదంటే వాసు బ్రతికేవాడని వాసు కుటుంబానికి ప్రభుత్వమే ఆదుకోవాలని కోరినారు

# రాష్ట్ర నూతన అధ్యక్షుడు మాధవ్ కి ఘన స్వాగతం







**గాజువాక బైక్ ర్యాలీ ప్రారంభించిన కేఎన్ఆర్ కృష్ణంరాజు**

**గాజువాక :పెన్ పవర్ ,జూలై 03:**బిజెపి రాష్ట్ర రథసారదిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా విశాఖ వచ్చిన పివిఎన్ మాధవ్ కి విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన బాజపా శ్రేణులు.గాజువాక నాయకులు కరణంరెడ్డి నరసింగరావు కృష్ణంరాజు ఆధ్వర్యంలో లంకా మైదానం నుండి బైకు కారు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖకి చెందిన నాయకులు పివిఎన్ మాధవ్ కి రాష్ట్ర అధ్యక్ష పదవి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. బిసి నేతకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా కి కృతజ్ఞతలు తెలిపారు. బారీ గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ర్యాలీలో గూటూరు శంకరరావు ,బాటా శ్రీను ,సోంబాబు ,సిరసపల్లి నూకరాజు ,నాగేశ్వరరావు ,పేర్ల సత్యారావు ,అశోక్ ,రంగనాయకులు ,సురేష్ ,రమేష్ ,ముసలయ్య ,నాగరాజు ,అప్పలరాజు,కృష్ణారెడ్డి ,దాసు ,రమణ ,సూరిబాబు,సత్యనారాయణ ,రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

# పెరియాళ్వార్ తిరునక్షత్ర సందర్భంగా విశేష పూజలు





**సింహాచలం, పెన్ పవర్, జులై 3 :** నమో నారసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామివారి దేవస్తానం అందు పెరియాళ్వార్ తిరునక్షత్ర సందర్భంగా శ్రీ గోవిందరాజస్వామిని ఆస్తానమండపంలో వాయించేపు చేసి, విశేష పూజ లు నిర్వహించారు. అనంతరం స్తానాచార్యులు వారు మరియు నాలాయిర దివ్య ప్రబంధ అధ్యాపకులు కలసి నాలాయిర దివ్య ప్రబంధాన్ని గానం చేశారు.

# తోమా (థామస్ )బలిదాన దినముగా భారతీయ క్రైస్తవ దినోత్సవం.

**చింతపల్లిలోభారతీయ క్రైస్తవ దినోత్సవం శాంతియుత ర్యాలీ**

**చింతపల్లి పెన్ పవర్ జూలై 3:-**చింతపల్లిలో గురువారం చింతపల్లి, జికె వీధి పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో షారోన్ బృందం యు సి డబ్ల్యూ ఏ వారి మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు హనుమాన్ కూడలి (టీ జంక్షన్) నుంచి పాత బస్టాండ్ మీదుగా సంత మార్కెట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు

క్రైస్తవ్యం మతం కాదని, మనసును మార్చి, శాంతిని బోధించే మార్గమని పాస్టర్స్ ఫెలోషిప్ మండల కార్యదర్శి కాలేబు అన్నారు. క్రీస్తు శకం 72లో జూలై మూడవ తేదీన చెన్నై లోని మైలాపూర్ ప్రాంతంలో హత్య గావించబడ్డ అపోస్తులుడు పరిశుద్ధ తోమా ఆత్మ బలిదాన దినముగా ప్రతిఏటా జూలై మూడున జరుపుకునే భారతీయ క్రైస్తవ దినోత్సవాన్ని నిర్వహించారు. పాత బస్టాండ్ కూడలి వద్ద క్రైస్తవ పెద్దలు మాట్లాడుతూ క్రీస్తు శకం 52 లో ఏసుక్రీస్తు యొక్క 12 మంది శిష్యులలో ఒకరైన అపోస్తులుడు పరిశుద్ధుడైన తోమా దక్షిణ భారతదేశపు కేరళ రాష్ట్రంలోని మలబారు తీరానికి చేరి భారత దేశానికి క్రీస్తు సువార్తను మొట్టమొదటిసారిగా తీసుకొని వచ్చి ఏడు సంఘములను స్థాపించి దేవుని పరిచర్యను ప్రారంభించినటువంటి మహనీయుడు అన్నారు. అపోస్తులుడు పరిశుద్ధ తోమా క్రీస్తు శకం 72లో జూలై మూడవ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలోని మైలాపూర్ ప్రాంతంలో హత్య గావించ బడ్డాడన్నారు. ఆయన ఆత్మ బలిదానాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా జూలై మూడున భారతీయ క్రైస్తవ దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గురువారం చింతపల్లిలో అన్ని సంఘాల క్రైస్తవులు కలిసి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. క్రైస్తవ్యం మతం కాదని, మనసును మార్చి, శాంతిని బోధించే సన్మార్గమని అన్నారు. ఏసుక్రీస్తు శిష్యుడైన తోమా ఆత్మ బలిదానాన్ని పురస్కరించుకుని క్రైస్తవ్యం వ్యాప్తి కోసం ఆయన చేసిన పరిచర్యను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పేందుకు క్రైస్తవ లోకం చేసే ప్రయత్నమే భారతీయ క్రైస్తవ దినోత్సవ ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి ఒక్కరూ సన్మార్గం లో పయనించాలని, శాంతి, సేవ, ప్రేమ కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో వైద్యురాలు డాక్టర్ ప్రభావతి తో కలిసి రోగులకు రొట్టెలు, పళ్ళు పంచారు. పారిశుధ్య కార్మికులు, పేదలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దైవజనులు సీనియర్ పాస్టర్ వసుపరి సోమరాజు, పాస్టర్ ఈనాక్. పాస్టర్ జాన్, పాస్టర్ తిమోతి, పాస్టర్ జ్యోతి రాజ్, పాస్టర్ అప్పల రాజు. పాస్టర్ బెనర్జీ, పాస్టర్ జేమ్స్, పాస్టర్స్ ఫెలోషిప్ మరియు షారోన్ బృందం, యు సి డబ్ల్యూ ఏ సభ్యులు, అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.




# డి ఆర్ డిపోను తనిఖీ చేసిన తహసిల్దార్ రామకృష్ణ.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 3:-**మండల కేంద్రంలోని డి.ఆర్. డిపో1 బుధవారం తహసిల్దార్ రామకృష్ణ తనిఖీ చేశారు. రేషన్ షాపులో ఉన్న రికార్డులను ఆయన పరిశీలించారు. వచ్చిన స్టాకు మరియు పంపిణీ చేసిన స్టాక్ ను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంపిణీ తప్పనిసరిగా పారదర్శకంగా జరగాలన్నారు. ప్రతి ఒక్క లబ్ధిదారునికి రేషన్ అందజేయాలని అన్నారు. అదేవిధంగా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు తప్పనిసరిగా రేషన్ దుకాణాలు తెరిచి ఉంచాలన్నారు. లబ్ధిదారులు ఏ సమయంలో వచ్చిన రేషన్ ఇవ్వడానికి సేల్స్ మెన్లు అందుబాటులో ఉండాలని కోరారు. అనంతరం స్థానిక ఎలిమెంటరీ పాఠశాలను సందర్శించి విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సేల్స్ విమెన్ రత్నం, ఉపాధ్యాయులు నరసింగరావు, విద్యాసాగర్ పాల్గొన్నారు.

# చింతపల్లి డిగ్రీ కళాశాలలో ప్లాస్టిక్ వద్దు ...పర్యావరణమే ముద్దు




**చింతపల్లి పెన్ పవర్ జూలై 3:-**చింతపల్లి డిగ్రీ కళాశాలలో కళాశాల కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వి రమణ మాట్లాడుతూ ప్లాస్టిక్ అనేది అత్యంత ప్రమాదకరమని దానిని వాడడం వీలైనంతగా మానుకోవడానికి ప్రయత్నం చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించినప్పుడే పర్యావరణాన్ని పరిరక్షించుకోగలమని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించాలని అలాగే ప్లాస్టిక్ సంచులకు బదులుగా వస్త్ర సంచులను వాడాలని ప్లాస్టిక్ సీసాలకు బదులుగా స్టీల్ లేదా గాజు సీసాలను వాడడం ఎంతో శ్రేయస్కరమన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణం పై తీవ్ర ప్రభావం చూపుతాయని అది త్వరగా కుళ్ళిపోకపోవడం వల్ల అది భూమిని నీటి వనరులను కలుషితం చేస్తుందని అన్నారు. అలాగే జంతువులు ప్లాస్టిక్ ను తిని చనిపోవడం లేదా వాటి ఆవాసాలు నాశనం అవ్వడం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకులు రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల అనేక రకాలైన వ్యర్థాలు పర్యావరణ ప్రభావాలు గురించి వివరించారు. ప్లాస్టిక్ ని వినియోగించడం వల్ల భూమి నీటి వన్యప్రాణుల నష్టము ఆరోగ్య సమస్యలు వాతావరణం మార్పులు వంటివి సంభవిస్తాయని ఆయన వివరించారు. ప్లాస్టిక్ వద్దు పర్యావరణమే ముద్దు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి భూమిని కాపాడండి , ప్లాస్టిక్ ను తగ్గించండి పర్యావరణ రక్షించండి అంటూ నినాదాలు విద్యార్థిని విద్యార్థులతో చెప్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు శ్రీమతి కే లీలా పావని కళాశాల అధ్యాపక సిబ్బంది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షాలకు జోడిగుమ్మలో మట్టిఇల్లు నేలమట్టం

**ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబం వేడుకోలు.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 03.**మండలంలో అత్యంత మారుమూల రంగబాయలు పంచాయితీ, జోడిగుమ్మ గ్రామంలో కొర్ర పూయు అనువారి మట్టి ఇల్లు భారీ వర్షాలకు నేలమట్టం అయ్యాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడిన ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు బుధవారం రాత్రి గోడ కూలీ ధాన్యం, రాగులు, బట్టలు మొత్తం తడిచి ముద్దయిందని, ఎవరికి ఎటువంటి ప్రమాదం సంభవించలేదని వారు అన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి నిరుపేద కుటుంబానికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వాని కోరుచున్నారు.

# జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుడిగాలి పర్యటన.




**చింతపల్లి పెన్ పవర్ జూలై3:-** చింతపల్లిమండలంలో చిన్న గడ్డ గ్రామంలో జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాబు నాయక్ సుడిగాలి పర్యటన చేశారు. చిన్న గడ్డ గ్రామంలోని పీఎం జన్మన్ గృహాల లబ్ధిదారులతో ఆయన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం జన్మన్ గృహాలను త్వరగా నిర్మించుకున్నట్లయితే దశలవారీగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని అన్నారు. నిధుల విషయంలో అపోహ పడాల్సిన పనిలేదని నిధుల కొరత లేదన్నారు. చింతపల్లి మండలంలో 4307 ఇల్లు మంజూరయ్యాయని వీటిలో 1440 బేస్మెంట్ లెవెల్, 1141 రూపు లెవెల్, 117 స్లాబ్ లెవెల్ , 2005 క్యాంపులేషన్, 1504 పునాదులు వేయనివి ఉన్నారన్నారు. గృహాలను త్వరితగతిని కట్టుకుంటే జియో టాక్ చేసి బిల్లులు వెంటనే చెల్లించడం జరుగుతుందన్నారు. బేస్ మెంట్ కొరకు 70000 రూపాయలు, రూపు లెవెల్ కొరకు 90000 రూపాయలు, స్లాబ్ లెవెల్ కొరకు 40000 ప్రతి ఒక్కరి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అలాగే అదనంగా లక్ష రూపాయలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో ఎటువంటి అపోహలు చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ కె. రమణబాబు, జీకే వీధి ఏఈ ఎస్ .సూరిబాబు, వర్క్ ఇన్స్పెక్టర్ ఎస్ రాజారావు, పి పడాల్, కూటమి నాయకులు పండు, అప్పారావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నార్త్ షిరిడి సాయి ఆలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం

పాల్గొన్న కనకమహాలక్ష్మి క్యాటరింగ్ అధినేత కె యస్ ప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 3:**తూర్పు నియోజకవర్గం చిన్నగదిలి నార్త్ షిరిడి సాయి ఆలయంలో ప్రతిరోజు వందలాదిమంది నిత్య అన్నదానంలో పాల్గొంటున్నారు. ఈ నిత్యాన్నదానానికి దాతలు తమ సహాయ సహకారాలు అందజేస్తున్నారు ప్రతి లక్ష్మీవారం కనకమహాలక్ష్మి క్యాటరింగ్ అధినేత కె ఎస్ ప్రసాద్.భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేస్తున్నారు దానిలో భాగంగా లక్ష్మీవారం నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వానపల్లి అప్పారావు.ఆలయ అర్చకులు సాయి నగేష్,రాజు, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సుపరిపాలనలో తొలి అడుగు

ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కే సన్యాసమ్మ.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 03.**ప్రభుత్వ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి మండలంలో విస్తృతంగా నిర్వహిస్తున్నామని మండల టీడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా, అరకు నియోజకవర్గం ఇన్చార్జి ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సీవెరీ దొన్నుదొర ఆదేశాల మేరకు మండలంలో కించాయిపుట్టు పంచాయతీలోని16వ బూత్ లో ఇంటింకి తిరిగి "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇంటింటికి "సుపరిపాలనలో తొలి అడుగు" కరపత్రం ఇస్తూ కూటమి ప్రభుత్వ పథకాలను వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు నాయకం శంకర్రావు, మాజీ మండల అధ్యక్షులు కిలోబలరాం, ప్రధాన కార్యదర్శి సమాల బాబుజీరావు, గ్రామస్తులు కే గోపాల్, ఎస్ ఈశ్వర్, ఎస్ శివ, నాగయ్య, మహిళలు పాల్గొన్నారు.

# బీచ్ లో బ్లూ ఫ్లాగ్ ప్రమాణాలు





- సాగర తీరంలో డబుల్ డెక్కర్ బస్సుల పరిశీలన
- రుషికొండ బీచ్‌ను సందర్శించిన మంత్రి కందుల దుర్గేష్
- బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ పునరుద్ధరణ తర్వాత పరిశీలన
- బ్లూ ఫ్లాగ్ ప్రమాణాల స్థాయిని కొనసాగిస్తాం.
- బీచ్ సుందరీకరణకు మరిన్ని చర్యలు తీసుకుం టామని హామీ
- రుషికొండ బీచ్ లో పర్యాటక సందడి పెరగడా నికి అవసరమైన చర్యలపై చర్చ
- పర్యాటకులకు, నగరవాసులకు అనుభూతి భరితమైన, పర్యావరణహితమైన ప్రయాణాన్ని అందిస్తామని వెల్లడి

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జూలై 03** :విశాఖపట్నం: పరిశుభ్రత, భద్రత, పర్యావరణ నిర్వహణ, ట్రాఫిక్ మేనేజ్ మెంట్, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, గ్రే వాటర్ నిర్వహణ, మౌలిక సదుపాయాలు తదితర అంశాలను జిల్లా యంత్రాంగం, శాఖల సమన్వయం, రాజకీ య నాయకత్వంతో ప్రణాళికాబద్ధంగా కొనసాగి స్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరా వు, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జీవీ ఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి విశాఖప ట్నంలోని రుషికొండ బీచ్ లో మంత్రి కందుల దుర్గేష్ పర్యటించారు. రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్ లో సౌకర్యాలను నిశితంగా పరిశీలించారు. బీచ్ లో దుకాణాలు నడుపుతున్నవాళ్లు, లైఫ్ గార్డులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల కు తగిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. బీచ్ లో బ్లూ ఫ్లాగ్ ప్రమాణాల స్థాయిని కొనసాగించడమే కాకుండా బీచ్ సుందరీకరణకు మరిన్ని చర్యలు తీసుకుంటా మని వెల్లడించారు. అదే విధంగా బీచ్ లో పర్యాటక సందడి పెరగడానికి అవసరమైన చర్యలపై చర్చించామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. అనంతరం బీచ్ రోడ్డులో తిరగనున్న డబుల్ డెక్కర్ ఈవీ బస్సులను పరిశీలించారు. పర్యాటక ఆకర్షణగా నిలవబోతున్న హప్ ఆన్, హప్ ఆఫ్ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు త్వరలోనే విశాఖ నగరంలో సేవలందించను న్నాయని తెలిపారు. పర్యాటకులకు, నగరవా సులకు అనుభూతి భరితమైన, పర్యావరణహి తమైన ప్రయాణాన్ని అందిస్తాయన్నారు. డబు లు డెక్కర్ బస్సులు విశాఖ పర్యాటక రంగాన్ని కొత్త దిశలో తీసుకెళ్తుందని మంత్రి కందుల దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశాఖ అనగానే సుందరమైన ప్రకృతి రమణీయత ప్రాం తాలు కళ్లముందు కదలాడుతాయని అన్నారు. బ్లూఫాగ్ బీచ్ సర్టిఫికేషన్ అంటే ఎన్నో పారా మీటర్స్ చూసి అందించే అంతర్జాతీయ స్థాయి గుర్తింపు అన్నారు. తద్వారా ప్రభుత్వానికి ఆదాయ వనరులు పెరిగి, స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్గుతాయన్నారు. బ్లూఫ్లాగ్ సర్టిఫికే ట్ ఉన్న బీచ్ లను విదేశీ పర్యాటకులు సైతం ఎక్కువగా సందర్శించే వీలుందన్నారు. ఈ క్రమంలో డెన్మార్క్ కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్ఈఈ) సంస్థ అందించిన బ్లూఫాగ్ సర్టిఫికేషన్ ను నిర్ణీత ప్రమాణాలు పాటించి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పర్యావరణహి త, ప్రమాదరహిత బీచ్ గా గా పేరున్న రుషికొం డ బీచ్ లో పరిశుభ్రత, సౌకర్యాలు అద్భుతంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నా రు. అందరికీ ఉపయోగపడేలా, అందంగా కని పించేలా, నిత్యం పరిశుభ్రతను పాటించేలా, సందర్శకులకు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం, ప్రజలు సమన్వయంతో పనిచే యాల్సిన అవసరాన్ని వెల్లడించారు. బీచ్ పరి శుభ్రతపై పర్యాటకులకు అవగాహన కల్పించా లన్నారు. కలకాలం బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ ఉండే విధంగా ఏ రకమైన చర్యలు తీసుకోవాలని చర్చించామన్నారు. తరుచూ సముద్రగాలులు వీస్తుండటం వల్ల బీచ్ లో కట్టడాలు కట్టేందుకు ఇబ్బంది ఉన్న మాట వాస్తవం అని మంత్రి దుర్గేష్ అన్నారు. మురుగునీరు ద్వారా వచ్చే చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన అవస రముందన్నారు.వీటన్నింటిపై దృష్టిసారించామ న్నారు. అనవసరమైన కట్టడాలను కూల్చేసి చూడ్డానికి అందంగా, పరిశుభ్రమైన బీచ్ గా కనిపించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ నిబంధనల వల్ల ఇటీవల బ్లూఫాగ్ బీచ్ సర్టిఫికేషన్ కు కొన్ని అవాంతరాలు వచ్చాయని గుర్తుచేశారు. దాన్ని అధిగమించి మళ్లీ బ్లూఫాగ్ సర్టిఫికేషన్ వచ్చేందుకు చర్యలు తీసుకున్నామ న్నారు. రూ.24 లక్షలతో సుందరంగా తీర్చిదిద్దేం దుకు పర్యాటక శాఖ తరపున ఖర్చు చేయడాని కి నిర్ణయించామన్నారు. ఈ నేపథ్యంలో బీచ్ కు వచ్చే సందర్శకులకు ఏయే సౌకర్యాలు కల్పిం చాలన్న అంశంపై దృష్టి సారించామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పిల్లలు ఆడుకునేందు కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పచ్చద నం పెంచాలని నిర్ణయించామన్నారు. సమగ్ర కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్తామన్నారు. టూరిజం శాఖ, జిల్లా యంత్రాం గం, మున్సిపాలిటీ, రాజకీయంగా ఇలా అంద రూ సమన్వయం చేసుకొని ఈ ప్రాంతాన్ని అద్భుత ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ ఒక్క బీచే కాకుండా రాష్ట్రంలో మరిన్ని బీచ్ లకు బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ వచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు.. 974 కి.మీల సముద్రతీరా న్ని పర్యాటకులు సందర్శించేలా చర్యలు ఉంటా యన్నారు.వాటర్ స్పోర్ట్స్, వెల్ నెస్ సెంటర్లు, ఎకో, అడ్వెంచర్ టూరిజంలకు ప్రాధాన్యతనిస్తు న్నామన్నారు.. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో సరైన రాజకీయ నాయకత్వం లేకపోవడంవల్ల పుదచ్చేరి ప్రభుత్వం ఆపేసిన కార్డేలియా సముద్ర విహార నౌకను తిరిగి ప్రారంభించామని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఈ అంశంపై గతం లో బెంగుళూరులో జరిగిన పర్యాటక సదస్సు లో తాను పాండిచ్చేరి మంత్రితో చర్చించి నౌకను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నానని తెలిపారు. అంతర్జాతీయ క్రూజ్ టర్మినల్ ను విశాఖ పోర్టు అథారిటీ వాళ్లు అద్భుతంగా నిర్మించారని తెలిపారు.. త్వరలో నే క్రూజ్ టూరిజం అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నానన్నారు. ప్రస్తుతం సెప్టెంబర్ వరకు నాలుగు పర్యాయాలు మాత్రమే నడపాలని నిర్ణయించామని, అనంతరం ఏడాదిలో 365 రోజులు నడిచేలా చర్యలు తీసుకుంటామన్నా రు. క్రూజ్ టూరిజం ద్వారా పర్యాటకులను మరింత ఆకర్షించాలని భావిస్తున్నామన్నారు. విశాఖకు వచ్చే పర్యాటకులు కేవలం సముద్రప్ర యాణం చేయడం మాత్రమే కాదు స్థానికంగా ఉన్న ప్రాంతాలను సందర్శించేలా టూరిజం సర్క్యూట్ లను ఏర్పాటు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

# జాలువారే రంగినిగూడ జలపాతాన్ని చూడతరమా..!

- తాజాగా వెలుగులోకి వచ్చిన జలపాతం
- ఎత్తైన కొండల మధ్య జాలువారుతున్న జలపాతం.
- ప్రభుత్వం స్పందించి జలపాతాన్ని అభివృద్ధి చేయాలి.







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 03.** చుట్టూ ఎత్తైన కొండలు.. కిందకు జాలువారుతున్న జలపాతం. కళ్ళను మైమరిపించే అద్భుత దృశ్యం.. తొలకరి జల్లులతో ఎటుచూసినా పచ్చదనమే. అందమైన ప్రకృతి సోయగాల మధ్య, అహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడిపే ప్రదేశం ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుంది. సుమారు వంద అడుగుల లోతుల్లో జాలువారుతున్న జలపాతాన్ని మీకు చూడలని ఉందా... అయితే అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలానికి రావాల్సిందే. మండలంలో అత్యంత మారుమూల బుంగాపుట్టు పంచాయతీ, రంగినిగూడ గ్రామంలో ఈ అద్భుత జలపాతం ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుంది. అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు చెరువులు పొంగిపొర్లుతున్నావేళ ఈ జాలువారుతున్న జలపాతం అందరిని ఆకట్టుకుంటుంది. నూతనంగా వెలుగులోకి వచ్చిన జలపాతాన్ని అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా మారిస్తే ప్రకృతి ప్రేమికులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించవచ్చు. ఈ జలపాతంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుకుందాం..

# యువ వైద్యులపై ప్రభుత్వం కక్ష సాధింపు

- వారికి పీఆర్ చేయకుండా దారుణ వేధింపు
- విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేయడం ఏమైనా నేరమా?
- ఎన్ఎంసీ పరీక్ష రాసి, ఇంటర్న్‌షిప్ చేసినా అనర్హులేనా
- దేశమంతా పీఆర్ ఇస్తున్నా, ఇక్కడ ఎందుకు ఇవ్వడం లేదు?
- ఎక్కడా లేని నిబంధనలు ఇక్కడెందుకు అమలు చేస్తున్నారు?
- శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసినా తప్పేనా?
- పోలీసులతో ఎందుకు అణిచివేయాలని చూస్తున్నారు?
- రాష్ట్రంలో యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగమా?
- ప్రభుత్వాన్ని నిలదీసిన వైయస్ఆర్‌సీపీ నేతలు
- యువ వైద్యుల డిమాండ్ వెంటనే పరిష్కరించాలి
- వారందరికీ తక్షణమే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ చేయాలి
- ప్రభుత్వం ఇకనైనా ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలి
- వైయస్ఆర్‌సీపీ నేతల డిమాండ్
- యువ వైద్యులపై పోలీసుల దాష్టికాన్ని ఖండిస్తున్నాం
- వైయస్ఆర్‌సీపీ నేతల సంయుక్త ప్రకటన

**తాడేపల్లి: పెన్ పవర్, జూలై 03** యువ వైద్యులపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు సరికాదని వైయస్ఆర్‌సీపీ నేతలు మండిపడ్డారు. వారికి పీఆర్ చేయకుండా దారుణ వేధించడం దుర్మార్గమన్నారు. విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేయడం ఏమైనా నేరమా? అని సంయుక్తంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వైయస్ఆర్‌సీపీ నేతలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సీదిరి అప్పలరాజు, డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు, డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి. డాక్టర్ సునిల్ ఏమన్నారంటే..:

యువ వైద్యులపై కూటమి ప్రభుత్వం కక్ష సాధిస్తోంది. వారికి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ (పీఆర్) చేయకుండా దారుణంగా వేధిస్తోంది. అసలు విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేయడమే నేరమన్నట్లు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) నిర్వహించే ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామ్ (ఎఫ్ఎంజీఈ)లో ఉత్తీర్ణులై కౌన్సెలింగ్ తర్వాత నిబంధనలకు అనుగుణంగా ఇంటర్న్‌షిప్ పూర్తి చేసినా వారు ఇంకా అనర్హులేనా? దేశమంతా పీఆర్ చేస్తున్నా, ఇక్కడ ఎందుకు చేయడం లేదు? ఎక్కడా లేని నిబంధనలు ఇక్కడెందుకు అమలు చేస్తున్నారు? తమకు న్యాయం చేయాలంటూ యువ వైద్యులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం కూడా తప్పేనా? వారిని అదేపనిగా పోలీసులతో ఎందుకు అణిచివేయాలని చూస్తున్నారు? అలా రాష్ట్రంలో యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం కొనసాగిస్తున్నారు. ఇది అత్యంత దారుణం.

అన్ని విధాలుగా అర్హత సాధించిన తమకు వెంటనే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ (పీఆర్) చేయాలని డిమాండ్ చేస్తూ, విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసిన యువ వైద్యులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోక పోవడం హేయం. పైగా వారిని అణిచివేయాలని చూడడం అత్యంత దారుణం. తమకు వెంటనే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ చేసి నెంబర్ ఇవ్వాలన్న యువ వైద్యుల డిమాండ్ సహేతుకం. ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్ నెరవేర్చాలి. ఇప్పటికే వారంతా కెరీర్ పరంగా ఏడాది నష్టపోయారు.

విజయవాడలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌ను కలిసేందుకు వచ్చిన యువ వైద్యులను పోలీసులు అడ్డుకోవడం ఏ మాత్రం సరి కాదు. వారికి సంఘీభావంగా వచ్చిన విద్యార్థి సంఘాల ప్రతినిధులపైనా పోలీసులు అమానుషంగా వ్యవహరించారు.

వారందరినీ బలవంతంగా తరలించడంలో పోలీసులు దాష్టికంగా వ్యవహరించారు. దీంతో పలువురు విద్యార్థుల చొక్కాలు చినిగిపోగా, మహిళా యువ వైద్యురాళ్లను కూడా పోలీసులు విడిచిపెట్టకుండా బలవంతంగా వ్యాన్ లో ఎక్కించారు. ఆ తర్వాత వారందరినీ ఏఆర్ గ్రౌండ్స్‌కు తరలించారు. పోలీసుల చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.

వైద్యులు కావాలన్న సంకల్పంతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసిన యువ వైద్యులు, ఇక్కడ కావాల్సిన అన్ని అర్హత పత్రాలు పొందారు. నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వారికి పీఆర్ నెంబర్ ఇవ్వాలి. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఏవేవో సాకులు చెబుతూ, యువ వైద్యుల పీఆర్ చేయకుండా, వారిని వేధిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ఏడాదికి మించి ఇంటర్న్‌షిప్ చేయిస్తోంది. ఆ తర్వాత కూడా వారికి పీఆర్ నెంబర్ ఇవ్వకపోవడంతో కెరీర్ పరంగా నష్టపోతున్న వారు, పీజీ మెడికల్ కోర్సులు కూడా చేయలేకపోతున్నారు.

కాబట్టి, ప్రభుత్వం వెంటనే యువ వైద్యుల డిమాండ్ పరిష్కరించాలి. ప్రభుత్వ నిర్వాకం వల్ల 700 కు పైగా యువ వైద్యులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అందుకే వారందరినీ తక్షణమే పీఆర్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యువ వైద్యుల న్యాయమైన డిమాండ్ సాధనలో వారికి మా పార్టీ అండగా నిలుస్తుంది.